



# మన దునియా

RNI Number TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం

సంపుటి : 3 | సంచిక : 250 | మే 7 గురువారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

మన దునియా

ఇంకెందుకు ఆలస్యం...


9490056011,9603969335


## బోధన్ ఠాణాల్లో ఏసీబీ సోదాలు

# లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎస్సై..!

## బోధన్ టౌన్ ఎస్సై భాస్కరాచారి అరెస్ట్






రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీ అరెస్ట్

**లంచం కోసం డిమాండ్**

మొదట రూ.10 వేలు డిమాండ్ చేసిన ఎస్సై తరువాత రూ.7 వేలకు తగ్గించినట్టు వెల్లడి

**రెడ్ హ్యాండెడ్ గా పట్టుబాటు**

బుధవారం ఫిర్యాదుదారుడు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు

**అరెస్ట్ చేసి కోర్టులో హాజరు**

కేసు నమోదు చేసి భాస్కరాచారిని అదుపులోకి తీసుకున్న ఏసీబీ నాంపల్లి కోర్టులో హాజరు పరుస్తాం

**గతంలో ఎస్సైలు కూడా చిక్కారు**

- 2024 నవంబర్: వర్ని ఎస్సై కృష్ణకుమార్ – రూ.20 వేలు లంచం తీసుకుంటూ అరెస్ట్
- 2024 నవంబర్: లంగంపేట ఎస్సై అరుణ్, రైటర్ రామస్వామి లంచం తీసుకుంటూ పట్టుబాటు
- 2026 ఏప్రిల్: బిచ్కుంద సీఐ సత్యనారాయణ – రూ.2 లక్షల లంచం డిమాండ్

**ఏసీబీ దాడులు కొనసాగుతున్నాయి**

- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, ఆర్టీవో ఆఫీసుల్లో సోదాలు
- ఆర్టీవో చెక్‌పోస్టులపై దాడులు, ప్రభుత్వం వాటిని ఎత్తేసింది
- కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో అధికారుల సోదాలు
- అవినీతి అధికారుల్లో ఆందోళన ఏసీబీ దూకుడు కొనసాగుతుంది

## లంచగొండి కొమ్మ కూలింది..!


మన దునియా

RNI Number TELTEL/2023/85680


మన దునియా,ఉమ్మడి,నిజామాబాద్ జిల్లా:మే 06 ప్రతినిధి


బోధన్ టౌన్ ఎస్సై భాస్కరాచారి లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. ఓ వ్యక్తిని కేసులో ఇరికించకుండా ఉండటానికి ఎస్సై రూ.10 వేలు డిమాండ్? చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. అనంతరం దానిని రూ.7వేలకు తగ్గించాడు.సదరు వ్యక్తి బంధువు ఈ విషయమై ఏసీబీ అధికారులకు సమాచారం అందించాడు. బుధవారం స్టేషన్?లో ఎస్సైకి ఫిర్యాదుదారు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్?గా పట్టుకున్నారు. అనంతరం పోలీస్?స్టేషన్?లో సోదాలు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి ఆయనను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని నాంపల్లి కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు.

**గతంలో పలువురు ఎస్సైలు**

ఉమ్మడి జిల్లాలో గతంలో పలువురు ఎస్సైలు ఏసీబీకి చిక్కారు. 2024 నవంబర్?లో.. ఓ కేసులో స్టేషన్ బెయిల్ కోసం రూ. 20వేలు లంచం తీసుకుంటూ వర్ని

## మహిళలు రాజకీయాల్లోకి రావాలి: కల్వకుంట్ల కవిత!

మన దునియా,హైదరాబాద్:మే 06



యువత మరియు మహిళలు, రాజకీయా ల్లోకి రావాలని తెలంగాణ ప్రజల రక్షణే ధ్యేయంగా తెలంగాణ రక్షణ సేవ పనిచేస్తుందని, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని కేసారంలో నిర్వహిస్తు న్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహో త్సవం,తో పాటు.. పెద్దమ్మ తల్లి దేవాల యాలను సందర్శించి, ఆమె మాట్లాడారు.యువత, మహిళలు, రాజకీయాల్లోకి వచ్చి, చైతన్యంతో ప్రశ్నించే తత్వాన్ని, పెంపొందించుకోవాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. 2029 ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించిన ఆమె, ప్రజలకు వైద్య, విద్య, ఉచితంగా అందిస్తామని అన్నారు.మహిళా సాధికారత, నిరుద్యోగ సమస్యల పరిష్కారం, మరియు సామాజిక తెలంగాణ కోసం యువత నాయకత్వ బాధ్యతలు చేపట్టా లని, ఇందుకోసం జాగృతి వేదికగా శిక్షణ అందిస్తామని పేర్కొన్నారు

## హోర్ముజ్ జలసంధి వద్ద అమెరికా విమానం కేసీ-135 అదృశ్యం..

మన దునియా,ఇంటర్నెట్ డెస్క్: మే 06

అమెరికా సైనిక యుద్ధ విమానం కేసీ-135 స్ట్రాటో ట్యాంకర్ అదృశ్యమైంది. హోర్ముజ్ జలసంధి సమీపంలో విమానంతో సంబంధాలు తెగిపోయాయి. అనంతరం ఖతార్ వద్ద పబ్లిక్ రాడార్ నుంచి అదృశ్యమైంది. విమానాలకు గాల్లో ఇంధనం నింపి వస్తుండగా కేసీ-135 స్ట్రాటో ట్యాంకర్ కనిపించకుండా పోయింది. అమెరికా, ఇరాన్ ఉద్రిక్తతల వేళ ఈ విమానం




## విజయ్‌కి అధికారికంగా మద్దతు ప్రకటించిన కాంగ్రెస్..

మన దునియా,తమిళనాడు:మే 06




చెన్నై: తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు టీవీకే పార్టీకి కాంగ్రెస్ అధికారిక మద్దతు ప్రకటించింది. విజయ్ నేతృత్వంలోని టీవీకేకు మద్దతు తెలుపుతూ ఏఐసీసీ తమిళనాడు ఇన్‌ఛార్జ్ గిరీశ్ చోడంకర్ అధికారిక ప్రకటన విడుదల చేశారు. మతతత్వ శక్తులను కూటమిగా దూరంగా ఉంచాలనే ప్రధాన లక్ష్యంతోనే ఈ మద్దతు ఇస్తున్నట్లు గిరీశ్ చోడంకర్ వెల్లడించారు. తమిళనాడులో లౌకిక, అభ్యుదయ, సంక్షేమ ప్రభుత్వాన్ని అందించడమే తమిళనాడు ప్రజల తీర్పు ఉద్దేశమని గిరీశ్ వ్యాఖ్యానించారు. కేవలం ప్రభుత్వ ఏర్పాటుకే

## మెట్రో ఫేజ్-2 అనుమతుల కోసం ఢిల్లీకి సీఎం రేవంత్

మన దునియా,హైదరాబాద్,మే 06

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు(బుధవారం) ఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. మెట్రో ఫేజ్ - 2 అనుమతుల కోసం ఢిల్లీకి వెళ్లనున్న సీఎం సాయంత్రం 4 గంటలకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో భేటీకానున్నారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్ -2 అనుమతులు, మెట్రో ఫేజ్ -1ను ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకున్న అంశాన్ని కేంద్రమంత్రికి వివరించనున్నారు. మెట్రో ఫేజ్ - 2కు త్వరగా అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేయనున్నారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్ - 2 విస్తరణకు సంబంధించిన డీపీఆర్‌ను ఇప్పటికే కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం సమర్పించింది. ఫేజ్ - 2లో మొత్తం 7 కారిడార్లను ప్రతిపాదించింది. మొత్తం 122.9


(మిగతా 2వ పేజీలో..)




మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# మెట్రో ఫేజ్–2 అనుమతుల కోసం ఢిల్లీకి సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

కిలోమీటర్ల మేర మెట్రోను విస్తరించాలనే ప్రణాళికను ప్రభుత్వం సిద్ధం చేసింది. ఫేజ్ – 2లో మొత్తం 86 స్టేషన్లను నిర్మించనున్నారు. ప్రాజెక్ట్ మొత్తం అంచనా వ్యయం రూ.38,595 కోట్లు. ప్రస్తుతం హైదరాబాద్ మెట్రో ఫేజ్–1 నెట్‌వర్క్ 69.2 కిలోమీటర్లుగా ఉంది. ఫేజ్ –2 పూర్తయితే హైదరాబాద్ మెట్రో మొత్తం నెట్‌వర్క్ 191.9 కిలోమీటర్లకు విస్తరించనుంది.అలాగే.. మధ్యాహ్నం ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాల్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించనున్నట్లు సమాచారం..

# విజయ్‌కి అధికారికంగా మద్దతు ప్రకటించిన కాంగ్రెస్..

(మొదటి పేజీ తరువాయి)

కాకుండా భవిష్యత్తులో జరగబోయే స్థానిక సంస్థలు, లోక్‌సభ, రాజ్యసభ ఎన్నికల్లోనూ టీవీకేతో కలిసి పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. దీంతో తమిళనాడులో కొత్త రాజకీయ సమీకరణాలకు కాంగ్రెస్– టీవీకే పొత్తు తెరలేపినట్లు అయ్యింది.

**ఏఐసీసీ ప్రకటన..**

‘తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మద్దతు అందించాలని భారత జాతీయ కాంగ్రెస్‌ను అధికారికంగా కోరారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో టీవీకేకి తమ పూర్తి మద్దతు అందించాలని తమిళనాడు కాంగ్రెస్ కమిటీ, కాంగ్రెస్ శాసనసభ పక్షం నిర్ణయించాయి. భారత రాజ్యాంగంపై విశ్వాసం లేని ఏ మతతత్వ శక్తులను కూడా ఈ కూటమిలో చేర్చుకోకుండా టీవీకే దూరంగా ఉంచాలి. ఈ షరతుపైనే మా మద్దతు ఆధారపడి ఉంటుంది. రాబోయే సంవత్సరాల్లోనూ, దశాబ్దాల్లోనూ పెరియార్ సామాజిక న్యాయ ఆదర్శాలకు, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగ ఆదర్శాలకు దృఢమైన నిబద్ధతతో కట్టుబడి ఉంటాం. తమిళనాడులో పెరుంతలైవార్ కామరాజ్ హయాం నాటి రోజులను తిరిగి తీసుకురావడానికి టీవీకే, తమిళనాడు కాంగ్రెస్ మధ్య ఏర్పడిన ఈ కూటమి కృషి చేస్తుంది’ అని ప్రకటనలో కాంగ్రెస్ ప్రస్తావించింది..

# హోర్ముజ్ జలసంధి వద్ద అమెరికా విమానం కేసీ–135 అదృశ్యం..

(మొదటి పేజీ తరువాయి)

అదృశ్యం ఆందోళనలకు దారి తీస్తోంది. విమానాలకు ఇంధనం నింపి కేసీ–135 స్ట్రాటో ట్యాంకర్ తిరిగి సైనిక స్థావరం వైపు వెళ్తుండగా రాడాన్ నుంచి సిగ్నల్ కోల్పోయింది. సంబంధాలు తెగిపోవడానికి ముందు గ్లోబల్ సిగ్నల్ 7700 అనే అత్యవసర కోడ్‌ను కేసీ–135 పంపినట్లు ఫ్లైట్ ట్రాకింగ్ డేటా చూపిస్తోంది. సాంకేతిక సమస్యలు, అగ్నిప్రమాదం, వైద్య అత్యవసర పరిస్థితి, బయట నుంచి వచ్చే ముప్పు వంటి సందర్భాల్లో 7700 కోడ్‌ను విమానాలు పంపుతుంటాయి. అయితే, కేసీ–135 మిస్సింగ్ గురించి అమెరికా సైన్యం గానీ, ఇరాన్ అధికారులు గానీ ఇప్పటివరకూ ఎలాంటి ప్రకటన చేయలేదు.కేసీ–135ని విమానాల్లో ఇంధనం నింపేందుకు అమెరికా వైమానిక దళం వాడుతుంటుంది. దీన్ని ఎగిరే గ్యాస్ స్టేషన్ అని కూడా పిలుస్తుంటారు. సాధారణంగా యుద్ధ విమానాలు, బాంబర్లు, ఇతర విమానాలకు ఇది గాలిలోనే ఇంధనం నింపుతుంటుంది. ఇలా చేయడం ద్వారా ఇంధనం కోసం విమానాలు భూమి పైకి రాకుండా ఎక్కువసేపు గాలిలోనే ఉండేందుకు అవకాశం ఉంటుంది. అలాగే సరకులు, ప్రయాణికుల రవాణా, అత్యవసర వైద్య సేవల తరలింపు వంటి మిషన్లకూ దీన్ని వాడుతుంటారు. కాగా, ఈ విమానాన్ని బోయింగ్ 707 నమూనా ఆధారంగా రూపొందించారు. 60 సంవత్సరాలకు పైగా కేసీ–135 సేవలు అందించింది..

# బోధన్? ఠాణాలో ఏసీబీ సోదాల తాజా వార్త. లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎస్సై..

(మొదటి పేజీ తరువాయి)




ఎస్సై కృష్ణకుమార్ అడ్డంగా దొరికిపోయాడు. 2024 నవంబర్?లో లింగంపేట ఎస్సై అరుణ్, రైటర్ రామస్వామి లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. 2026 ఏప్రిల్?లో బిచ్కుంద సీఐ సత్యనారాయణ ఏసీబీకి దొరికాడు. కల్లుల దుకాణాల నిర్వహణకు సహకరించేందుకు ఆయన రూ.2 లక్షల లంచం అడిగాడు.

**వరుస దాడులు**

ఉమ్మడి జిల్లాలో ఇటీవల ఏసీబీ దాడులు పెరిగాయి. దీంతో అవినీతి అధికారులు ఆందోళన చెందుతున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, ఆర్టీవో ఆఫీసుల్లో ఇటీవల సోదాలు చేశారు. గతంలో ఆర్టీవో చెక్?పోస్టులపై దాడులు చేశారు. అనంతరం ప్రభుత్వం వాటిని ఎత్తేసింది. ఇటీవల కామారెడ్డి మున్సిపల్? కార్యాలయంలో అధికారులు సోదాలు చేశారు. ఏసీబీ దూకుడు పెంచడంతో అవినీతి అధికారులు ఆందోళన చెందుతున్నారు. ఎక్కడ తాము దొరికిపోతామోనని భయపడుతున్నారు.

# నాకోసం వాహనదారులను ఇబ్బంది పెట్టవద్దు..!

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన**

**డీజీపీకి ఆదేశాలు..!**

**అఫిషియల్ -**

**తన పర్యటనలో ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలి: డిజిపి శ్రీ సివి ఆనంద్ తో ముఖ్యమంత్రి శ్రీ ఎ రేవంత్ రెడ్డి**



**మన దునియా,హైదరాబాద్:మే 06**

తన పర్యటనల సమయంలో సామాన్య ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని, ప్రజలను గంటల తరబడి రోడ్లపై నిలపవద్దని ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి డిజిపి శ్రీ సివి ఆనంద్ కు సూచించారు. ముఖ్యమంత్రి బుధవారం నాడు ఢిల్లీ వెళ్తున్న క్రమంలో విమానాశ్రయం సమీపంలో భారీగా వాహనాలు నిలిచిపోవడంపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తన కాన్వాయ్ కోసం సాధారణ ప్రజల పనులకు ఆటంకం కలిగించవద్దని, ముఖ్యమంత్రి వాహనాలు వెళ్లే దారితో పాటు ఎదురుగా వస్తున్న వాహనాలను కూడా ఆపివేసి ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిజిపి కి ఆదేశాలు జారీ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.ముఖ్యమంత్రి ఆదేశాల నేపథ్యంలో డీజీపీ శ్రీ సి.వి. ఆనంద్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీసు కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కీలక దిశానిర్దేశం చేశారు. ట్రాఫిక్ సమస్యపై ముఖ్యమంత్రి పదేపదే మాట్లాడాల్సి రావడం సమస్య తీవ్రతను తెలియజేస్తోందని, క్షేత్రస్థాయి అధికారులు దీనిని గంభీరంగా పరిగణించాలని డిజిపి శ్రీ సివి ఆనంద్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణను పటిష్టం చేసేందుకు అడిషనల్ డిజిపి ఆధ్వర్యంలో త్వరలోనే ‘ట్రాఫిక్ బ్యూరో’ ఏర్పాటు చేస్తున్నామని ప్రస్తుతం విధివిధానాలను రూపొందిస్తున్నామని డిజిపి శ్రీ సివి ఆనంద్ వెల్లడించారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ వెళ్లే సమయంలో ట్రాఫిక్‌ను పూర్తిగా నిలిపివేయకుండా, సింగిల్ లైన్‌గా విభజించి వాహనాలను పంపించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని, వాహనాల రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎయిర్‌పోర్టు పరిసర ప్రాంతాల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా నీరు నిలిచే ప్రాంతాల్లో ట్రాఫిక్ జాం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ట్రాఫిక్ అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి సత్వర నిర్ణయాలు తీసుకోవాలని, సిబ్బందిలో ఆత్మవిశ్వాసాన్ని నింపాలని డిజిపి శ్రీ సివి ఆనంద్ సూచించారు.ఔటర్ రింగ్ రోడ్డుపై అక్రమ పార్కింగ్ లేకుండా చూడాలని, ఐఎస్ డబ్ల్యూ, సీఎస్ డబ్ల్యూ విభాగాలతో సమన్వయం చేసుకుంటూ శాంతిభద్రతల విభాగం అధికారులు కూడా ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వాములు కావాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో హైదరాబాద్ మే శ్రీ వి.సి. సజ్జనార్, సైబరాబాద్ సిపి శ్రీ ఎం. రమేష్, మల్కాజిగిరి సిపి శ్రీమతి బి. సుమతి, ఫ్యూచర్ సిటీ జాయింట్ సిపి శ్రీమతి చందనా దీప్తి, రైల్వేలు మరియు రోడ్డు సేఫ్టీ ఐజిపి శ్రీ రమేష్ నాయుడు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, ఐఎస్డబ్ల్యూ ఓఎస్డి శ్రీ కమలాసన్ రెడ్డి, సిఎంఎస్జి ఎస్పీ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు..!

# బెంగాల్ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముహూర్తం ఖరారు

**మన దునియా,కోల్‌కతా,మే 06**




పశ్చిమ బెంగాల్‌లో ఓటర్లు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. దీంతో భారతీయ జనతా పార్టీ కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహకాలు చేస్తుంది. ముఖ్యమంత్రిగా ఎవరు బాధ్యతలు చేపట్టనున్నారనే అంశంపై పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. వారిలో ఒకరిని ఎంపిక చేసేందుకు ఆ పార్టీ అగ్ర నాయకత్వం రాష్ట్రానికి చెందిన కీలక నేతలతో వరుసగా చర్చలు జరుపుతోంది. అయితే పశ్చిమ బెంగాల్ రాజకీయాలకు సంబంధించిన కీలక పరిణామం చోటు చేసుకుంది.మే 9వ తేదీ (శనివారం) ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందని ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సమీక్ భట్టాచార్య బుధవారం కోల్‌కతాలో ప్రకటించారు. ఉదయం10 గంటలకు మహానగరంలోని ప్రతిష్టాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని వివరించారు.గురువారం సాయంత్రం కోల్‌కతాలో శాసనసభా పక్ష సమావేశం జరుగుతుందని సమీక్ భట్టాచార్య తెలిపారు. ఈ సమావేశంలో శాసనసభా పక్ష నేతను పార్టీ ఎమ్మెల్యేలు అంతా కలిసి ఎన్నుకుంటారని చెప్పారు. ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, పలువురు కేంద్రం మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఎన్డీయే నాయకులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు.ఈ కార్యక్రమానికి పార్టీ సీనియర్ నేతలతోపాటు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరవుతారని పార్టీ నేతలు చెబుతున్నారు. పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా కొలువుదీరనున్న మంత్రి వర్గంలో దాదాపు 24 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర నాయకత్వం చెబుతుంది. మరోవైపు ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాట్లపై ప్రభుత్వ ఉన్నతాధికారులు ఇప్పటికే దృష్టి కేంద్రీకరించారు..

# ధాన్యం కొనుగోలుపై తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు: మంత్రి ఉత్తమ్

**మన దునియా,హైదరాబాద్,మే 06**

ధాన్యం కొనుగోలు విషయంలో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తూ.. రైతులను ఆందోళనకు గురిచేయడంపై పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు అంశంపై ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ గోబెల్స్ ప్రచారం చేస్తూ, రైతులను అయోమయానికి గురిచేయడానికి ప్రయత్నిస్తోందన్నారు మంత్రి ఉత్తమ్. తమ ప్రభుత్వం రికార్డు స్థాయిలో ధాన్యాన్ని సేకరిస్తోందని, రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. ‘మా ప్రభుత్వం రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తోంది. ఈ రబీలో రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. దాదాపు 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నాం. ఇందులో భాగంగా 95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం. ఈ కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 17.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించింది. టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో లేవని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం 2.63 లక్షల టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం అకాల వర్షాలు, తీవ్రమైన ఎండల (హీట్ వేవ్) నుంచి ధాన్యాన్ని, రైతులను రక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు, ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది’ అని మంత్రి ఉత్తమ్ అన్నారు..



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం
మే । గురువారం । 7 । 2026


# రూ:1.50 లక్షలకు పసికందు విక్రయం

**మన దునియా,మెదక్: మే 06మెదక్ :**

ప్రసవానికి ఆసుపత్రికి వెళ్లిన ఓ మహిళకు ఆడశిశువు జన్మించగా, మృతి చెందిందని మాయమాటలు చెప్పి విక్రయించిన ఘటన జిల్లా కేంద్రం మెదక్‌లో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మెదక్ పట్టణ సీఐ మహేశ్ తెలిపిన వివరాలు ఇలా.. పాపన్నపేట మండలం లక్ష్మీనగర్ తండాకు చెందిన నస్రా ఫాతిమా సికింద్రాబాద్‌లోని మౌలాలిలో నివాసం ఉంటున్నారు. ఈమె 7 నెలల గర్భిణి కాగా, గత నెల 12న తల్లిగారింటికి వెళ్లేందుకు మెదక్ వచ్చారు. ఆ సమయంలో చేతిలో చిప్స్ ప్యాకెట్ ఉండటంతో కోతులు ఆమెపై దాడి చేయగా, కిందపడి రక్తస్రావమైంది. తన వెంట ఉన్న స్నేహితురాలు పర్వీన్‌బేగం సాయంతో స్థానిక మార్కెట్ యార్డు కమాన్‌కు ఎదురుగా ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు. మరుసటి రోజు ఆసుపత్రిలో వైద్యులు ఆమెకు శస్త్రచికిత్స చేయగా, 2.4 కిలోల బరువున్న ఆడపిల్లకు జన్మనిచ్చారు. అక్కడ పని చేస్తోన్న నర్సు అక్తరీ బేగం.. పాప పుట్టి చనిపోయిందని నస్రాఫాతిమాను నమ్మించింది. మూడు రోజుల తర్వాత డిశ్చార్జి చేశారు. ఐదు రోజులకు నస్రాఫాతిమా మెదక్‌కు వచ్చారు. గుర్తుతెలియని వ్యక్తి వచ్చి, పాప చనిపోలేదని, బతికే ఉందని ఆమెతో చెప్పాడు. నస్రాఫాతిమా.. తన స్నేహితురాలిని విచారించగా, సరైన సమాధానం చెప్పకపోవడంతో ఆసుపత్రి వైద్యులను నిలదీశారు. భర్త అస్లాంఖాన్‌తో కలిసి ఈనెల 3న పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన సీఐ మహేశ్ విచారణ చేపట్టారు. ఆసుపత్రి నర్సు అక్తరీ బేగం.. మెదక్ పట్టణంలోని గోల్కోండ వీధికి చెందిన నౌసిన్ ఉన్నిసాకు పసికందును అప్పగించినట్లు తేలింది. ఆమె



సిద్దిపేటకు చెందిన మహమ్మద్ ఇక్బాలుద్దీన్, సదీయసుల్తానా దంపతులకు ఆడశిశువును రూ. 1.50 లక్షలకు విక్రయించినట్లు గుర్తించారు. రూ. 1.40 లక్షలు నర్సు తీసుకొని, రూ. 10 వేలు నౌసిన్ ఉన్నిసాకు ఇచ్చారు. పోలీసులు పాపను సిద్దిపేట నుంచి తీసుకొచ్చి, మెదక్ సఖి కేంద్రంలో అప్పగించారు. నర్సుతో పాటు మధ్యవర్తి, పాపను కొనుగోలు చేసిన దంపతులను సోమవారం రాత్రి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఆసుపత్రి యజమాని పరారీలో ఉన్నాడు. ఈ ఘటనపై కలెక్టర్ ప్రతిమాసింగ్ విచారణకు ఆదేశించారు. మంగళవారం రాత్రి జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ ఆసుపత్రిని మూసివేయించారు.

# రైతుల కల్లాల్లో.. (క)నీరు

**మన దునియా,పెద్దపల్లి జిల్లా:మే 06**

తెలంగాణ రాష్ట్రం లోని పలు జిల్లాల్లో మంగళవారం రాత్రి అకస్మాత్తుగా కురిసిన ఈదురు గాలులతో కూడిన వర్షం ఎండల తీవ్రత నుంచి ఉపశమనం ఇవ్వడం పక్కన పెడితే పెను విషాదాన్ని, భారీ నష్టాన్ని మిగిల్చింది, అకాల వర్షం నుంచి పంటలను కాపాడుకు నే క్రమంలో రైతులు ప్రాణాలు కోల్పోయా రు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట కళ్ళముందే తడిసిపోవడంతో అన్నదాతలు కన్నీరు మున్నీరవుతున్నారు. కాగా...తెలంగాణ వాతావరణశాఖ అలర్ట్ జారీ చేసింది, రానున్న మరో 3 రోజుల పాటు పలు జిల్లాల్లో ఈదురు గాలులు, పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురవనున్నాయని వాతావరణశాఖ అంచనా వేసింది. మొన్నటివరకు తెలుగు రాష్ట్రాల్లో ఎండలు తీవ్రరూపం దాల్చగా.. మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షం తో రైతుల కుటుంబా ల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. వరి ధాన్యాన్ని కాపాడుకోవాలని కల్లాల వద్దకు వెళ్లిన రైతులపై మృత్యువు విరుచుకుపడింది. మంచిర్యాల జిల్లాలో రాత్రి కురిసిన వర్షానికి నలుగురు రైతులు మృతిచెందగా.. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. అయితే అకాల వర్షాల తో రైతుల ప్రాణ నష్టం, వంట నష్టం వాటిల్లిం ది.దీంతో తమను అదుకోవాలని ప్రభుత్వాలను రైతులు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై స్పందించిన మంత్రి వివేక్ రైతు లెవ్వరు ఆందోళన చెందవద్దని ప్రభుత్వం



అండగా ఉంటుందని మంత్రి ధైర్యం చెప్పారు. మంగళవారం రాత్రి, పెద్దపల్లిజిల్లా తోపాటు మంచిర్యాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం దంచి కొట్టింది, కొనుగోలు కేంద్రాలలో పోసిన ధాన్యం తడిసి ముద్ద యింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట నీటిపాలు కావడంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు.

ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్!

నేటి నుంచి మే 8వ తేదీ వరకు నాగర్ కర్నూల్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశముందని వాతావరణశాఖ అంచనా వేసింది. ఈ మేరకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇక నల్లగొండ, ఖమ్మం, రంగారెడ్డి, వరంగల్, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, హన్మకొండ జిల్లాల్లో పిడుగులతో కూడిన వానలు పడతాయని తెలిపింది.

# కరుణానిధి సైతం ఊహించి ఉండరు!

**మన దునియా,తమిళనాడు:మే 06**

ఇళయ దళపతి విజయ్ అందుకున్న విజయం మామూలుది కాదు! ఎవరూ ఊహించని విజయాన్ని అతను అందుకున్నాడు. అధికారం హస్తగతం చేసుకోవడానికి కేవలం పది సీట్ల దూరంలో విజయ్ ఆగిపోయినా... అతన్ని కాదనే పరిస్థితి ఎవరికీ లేదు. అందుకే సీఎంగా పట్టాభిషిక్తుడు కావడానికి విజయ్ రెడీ అయిపోతున్నాడు. ఇదే సమయంలో విజయ్ పాత ఫోటో ఒకటి ప్రముఖ దర్శక నిర్మాత రామ్ గోపాల్ వర్మ సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. ఇప్పుడది వైరల్‌గా మారింది. వర్మ పోస్ట్ చేసిన ఫోటోలో తమిళనాడు సీఎం, స్వర్గీయ ఎం. కరుణానిధి ఓ ప్రారంభోత్సవంలో రిబ్బన్ కట్ చేస్తుంటే... ఆయన వెనుక విజయ్ నిలబడి ఉన్నాడు. కరుణానిధికి అటూ ఇటూ విజయ్ తండ్రి చంద్రశేఖర్, ఆయన భార్య ఉన్నారు. ఆ ఫోటోను బట్టి అప్పట్లో విజయ్‌కు 16 సంవత్సరాలు ఉండొచ్చు అనిపిస్తోంది. చిత్రం ఏమంటే... బహుశా అప్పట్లో కరుణానిధి కూడా ఊహించి ఉండరు. తన పక్కన నిలుచున్న వ్యక్తి హీరో అవుతాడని, తమిళ ప్రజలు అతన్ని సూపర్ స్టార్ చేస్తారని! ఇంకా గమ్మత్తైన విషయం ఏమంటే... ఆ స్టార్ హీరో పార్టీ పెట్టి, తన పార్టీనే మట్టి కరిపిస్తాడని ఊహించి కూడా ఉండరు. ఓడలు బళ్ళు... బళ్ళు ఓడలు కావడం అంటే ఇదే కదా అని ఆ ఫోటోను చూసిన వారు వ్యాఖ్యానిస్తున్నారు. ఇవాళ స్టాలిన్ ఆ ఫోటోను చూసి ఎంతగా కుమిలిపోయి ఉండేవాడో అని అంటున్నారు. కరుణానిధి రాజకీయ వారసుడిగా స్టాలిన్ అంచలంచెలుగా ఎదిగి సీఎం అయ్యాడు. అందుకోసం ఎంతో కసరత్తు చేశాడు. కానీ హీరో విజయ్ సింపుల్‌గా రాజకీయ పార్టీని స్థాపించి, ఎవరితోనూ పొత్తు పెట్టుకోకుండా... ఇవాళ సింగిల్ లార్జెస్ట్ పార్టీగా తమిళనాట స్థిరంగా నిలిచాడు. మొత్తానికి ఆర్జీవీ పోస్ట్ చేసిన ఆ ఫోటో కొంతమందిలో జోష్ నింపితే... మరి కొంతమందిలో నిరాశ కలిగించింది..




# అర్ధరాత్రి మహిళా పోలీస్ కమిషనర్ ను వేధించిన పోకిరీలు!

**అటువైపు కన్నెత్తి చూడని పెట్రోలింగ్ పోలీసులు**

**మన దునియా,హైదరాబాద్:మే 06**



అర్ధరాత్రి సమయంలో మల్కాజ్గిరి సీపీ సుమతి, కీలక ఆపరేషన్ చేపట్టారు. కమిషనర్ గా బాధ్యత లు తీసుకున్న మొదటి రోజే మహిళల భద్రత పై దృష్టి పెట్టారు. పోలీస్ అధికారిగా కాకుండా ఒక సాధారణ మహిళ గా ఆమె బస్టాండ్ లో నిలుచున్నారు. ఒక సాధారణ మహిళ కు ఎదురయ్యే వేధింపులు ఆమె ఎదుర్కొన్నారు. బస్టాండ్ లో నిల్చు న్నది, పోలీస్ అధికారి అని తెలియక ఆమె చుట్టూ పోకిరీలు చేరారు. సుమారు 40 మంది పోకిరిలు ఆమె ను చుట్టు ముట్టారు. వీరిలో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నారు.

అర్ధరాత్రి ఒంటరిగా..

అర్ధరాత్రి బస్సు కోసం ఎదురుచూస్తున్న సీపీ సుమతిని సుమారు 40 మంది పోకిరీలు చుట్టుముట్టి ఇబ్బంది పెట్టారు.రకరకాల అసభ్య ప్రశ్నలతో ఆమెను వేధించారు అర్ధరాత్రి 12 గంటల నుంచి తెల్లవారు జాము మూడు గంటల వరకు సుమతి ఈ ఆపరేషన్ నిర్వహించారు. మద్యం మత్తు, గంజాయి మత్తులో ఉన్న యువకులే అధికంగా ఉన్నారు. మూడు గంటల పాటు ఇంత జరుగుతున్న పెట్రోలింగ్ పోలీసులు అటువైపు కన్నెత్తి కూడా చూడలేదు. ఆమెను వేధించిన పోకిరిలను అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ నిర్వహించి పంపించారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు: ఐటీ మంత్రి శ్రీధర్ బాబు!

**మన దునియా,పెద్దపల్లి జిల్లా:మే 06**



అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని, రైతులు ఆందోళన చెందొద్దని తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. మంథని మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోళ్లను పెద్దపల్లి జిల్లా కలెక్టర్, కోయ శ్రీహర్ష తో కలిసి మంత్రి బుధవారం, తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... అకాల వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా రైతులు నష్టపోకుండా అవస రమైన చర్యలు చేప ట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసా య శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని రవాణా చేసేందుకు అవసర మైన లారీలను ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదే శించారు. రైతులెవ్వరు ఆందోళన చెందవద్దని మంత్రి శ్రీధర్ బాబు, భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రభుత్వ అధికారులు. ప్రజా ప్రతి నిధులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంథని సింగిల్ విండో చైర్మన్ గా కొత్త శ్రీనివాస్!

**మన దునియా,పెద్దపల్లి జిల్లా:మే 06**

మంథని సింగిల్ విండో చైర్మన్ గా కొత్త శ్రీనివాస్, బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతేడాది పాలకవర్గాన్ని రద్దు చేసి పర్సన్ ఇన్చార్జి లను నియమించ డాన్ని సవాల్ చేస్తూ కోర్టుకు వెళ్ళగా...పాత పాలక వర్గాలకు బాధ్య తలు అప్పగించాలని కోర్టు ఆదేశించింది, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సంఘ మానిటరింగ్, అనిల్ కుమార్,సంఘ కార్య దర్శి మామిడాల అశోక్ కుమార్, సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... ఐటీ పరిశ్రమల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శ్రీనుబాబు, నాయ కత్వం లో సహకార సంఘ అభివృద్ధికి రైతుల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. రైతు పండించిన పంట చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు రాకుండా పర్యవేక్షిస్తామని ఆయన తెలిపారు. అదేవిధంగా..ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పదవి అవకాశం ఉన్నంత వరకు రైతుల సేవకు పున:రంకితం అవుతా నని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, తెలిపారు. బుధవారం సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ కొత్త శ్రీనివాస్ డైరెక్టర్లతో కలిసి పర్సన్ ఇంచార్జిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాపు,పెద్దిరాజు ప్రభాకర్, రావికంటి సతీష్ కుమార్, సిరిముర్తి ఓదెలు, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మి, ఉడుత మాధవి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



మన దునియా

మన అక్షరం – మన ప్రపంచం

## జమ్మికుంటలో ఘనంగా హనుమాన్ శోభయాత్ర!

మన దునియా,జమ్మికుంట:మే 06



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హనుమాన్ శోభాయాత్రలు అత్యంత వైభవంగా, జైశ్రీరామ్ నినాదాల మధ్య ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణం లో హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం హన్మాన్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి శుభ విగ్రహాలను పల్లకిలో ఊరేగించా రు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో హనుమాన్ దీక్షపరుల భజనలు, నృత్యాలు, మహిళల కోలాటాలు భరతనాట్యం,తో పాటు అనేక కార్య క్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్య లో తరలివచ్చారు. అనంతరం భక్తులను ఉద్దేశించి ఉత్సవ సమితి నిర్వాహకులు ఆకులు రాజేందర్, మాట్లాడుతూ.. హిందూ ధర్మాన్ని కాపాడాలంటే భక్తితో హనుమాన్ మాల ధరించాలని భక్తులకు రక్షణగా హనుమాన్ ఉంటాడని ఆ నమ్మకా న్ని తెలియజేయడా నికి ఇలాంటి శోభా యాత్రలు నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి సభ్యులు పొన్నగంటి రవికు మార్, పొనగంటి మల్లయ్య, విష్ణు, ప్రభాకర్,రాజ్ కుమార్, సమ్మయ్య, శారద, బచ్చు శివకుమార్, కడం సతీష్, తదితరు లు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం...

**సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది" అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు పటిష్టమైన చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా మార్కెటింగ్, అనుబంధ శాఖలు ఉద్యాన పట్టు పరిశ్రమ, పశు సమర్ధక శాఖ ఆధ్వర్యంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లో మూడవ రోజు రైతులకు అవగాహన కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాగు విధానాలు మరియు ప్రభుత్వ పథకాలపై రైతులకు దిశానిర్దేశం చేశారు. రైతులకు సాగు పెట్టుబడి కోసం రైతు భరోసా, అకాల మరణం సంభవిస్తే కుటుంబానికి అండగా రైతు భీమా పథకాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర కల్పించడంతో పాటు సన్న బియ్యం పండించే రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తూ ప్రోత్సహిస్తుందని అన్నారు. సూర్యాపేటలో నూతనంగా భూ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. భూసార పరీక్షల నివేదిక ఆధారంగా ఏ భూమిలో ఏ పంట వేస్తే అధిక దిగుబడి వస్తుందో వ్యవసాయ అధికారులు సూచిస్తారని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ మరియు ఖర్చు తగ్గింపులో భాగంగా నానో యూరియా వినియోగం పై రైతుల్లో అవగాహన పెంచాలని అధికారులను ఆదేశించారు. ఒకే రకమైన పంటలు వేయకుండా, లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలని కోరారు. రైతులను నిలువునా ముంచే నకిలీ విత్తనాల విక్రయదారుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని కలెక్టర్ హెచ్చరించారు. మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్, పోలీసులు, వ్యవసాయ అధికారులు సమన్వయంతో ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని, రైతులు కూడా గుర్తింపు పొందిన డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు..సమాజంలో ప్రతి ఒక్కరు రైతు పండించే ఆహారం మీదనే ఆధారపడి జీవిస్తున్నారని, అందుకే వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను, ప్రోత్సాహకాలను అందిస్తోందని తెలిపారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సూర్యాపేట మార్కెట్ లో మొక్కజొన్న పంట అమ్మకాలు చేసుకునేలా మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో వరితో పాటు రైతులకు లాభసాటి తెచ్చే పంటలపై అవగాహన కార్యక్రమాలు చేపడతామని, ఆయిల్ ఫామ్, కూరగాయల సాగుపై జిల్లాలో విస్తృతంగా ప్రచారం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రైతుల కోసం ఉదయం టిఫిన్, మధ్యాహ్నం రూ.5/– లకె భోజనం ఏర్పాటు చేసిన సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీని కలెక్టర్ అభినందించారు.రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి తెలిపారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్న ధాన్యానికి రూ.500బోనస్, సన్న బియ్యం పంపిణీ, రేషన్ కార్డులను ఇచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిది అని కొనియాడారు. మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర ఇస్తున్నట్లు తెలిపారు. సూర్యాపేట మార్కెట్లో మామిడి మార్కెట్ ఏర్పాటు కొరకు స్థల పరిశీలన చేస్తున్నారని త్వరలోనే పేట మార్కెట్ లో మామిడి మార్కెట్ ప్రారంభం కాబోతున్నట్లు వెల్లడించారు సూర్యాపేటలో రూ.33కోట్లతో నిర్మించి నిరుపయోగంగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను కూరగాయల రైతుల కోసం రూ.31లక్షలతో మరమ్మతులు పూర్తి చేసి త్వరలోనే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదిగా ప్రారంభిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వర్ శర్మ, జిల్లా సహకార అధికారి ప్రవీణ్ కుమార్, వెటర్నరీ డిడి శ్రీనివాస్, జిల్లా అగ్రికల్చర్ అధికారి నాగయ్య, కెవికె సైంటిస్ట్ నరేష్ సెక్రెటరీ ముకురం ఇతర జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.




# తెలంగాణలో రానున్నది బిజెపి సర్కార్





**కాంగ్రెస్ అవినీతికి ఇక స్వస్తి పలుకుదాం**

**బీఆర్ఎస్ ను చూశారు.. కాంగ్రెస్ ని చూశారు**

**బిజెపికి ఒక అవకాశం ఇవ్వండి**

**తెలంగాణ వికాసమే బిజెపి లక్ష్యం**

**బీఆర్ఎస్ కాంగ్రెస్ లది అవినీతి రాజ్యం**

**బిజెపి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గుజ్జల ప్రేమేందర్ రెడ్డి**

**ప్రధాని మోడీకి పర్యటన విజయవంతం చేయండి - మోడీ పర్యటన పోస్టర్ విడుదల**

మన దునియా,షాద్ నగర్:మే 06

ప్రధాని మోడీకి పర్యటన ఆరంభం మాత్రమే.. ఇలాంటివి ముమ్ముందు ఎన్నో ఉంటాయి.. తెలంగాణలో బిజెపికి అధికారమే లక్ష్యంగా ముందడుగు వేస్తాం.. అనుకున్నది సాధిస్తాం.. తెలంగాణ వికాసమే లక్ష్యంగా పనిచేస్తా.. అని బిజెపి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గుజ్జల ప్రేమేందర్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ పట్టణంలో పార్టీ ఇన్చార్జి అందె బాబయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు పతంగి రాజా భూపాల్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణకు వస్తున్న మోడీ సభను విజయవంతం చేయడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మీడియా ద్వారా, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రసారం చేసి మోడీ సభకు అన్ని నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున జనం హాజరయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సాయంత్రం మాట్లాడుతూ ప్రజలు పదేళ్ల బిఆర్ఎస్ ను చూశారు.. ఆ పార్టీ ఎంత అవినీతికి పాల్పడిందో కెసిఆర్ కూతురే చెబుతుంది. ఇక కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అవినీతిమయంగా మారిపోయింది.. అందుకే ఒక్కసారి బిజెపి కి అవకాశం ఇవ్వాలని కోరుతున్నామని వెల్లడించారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు హామీలు తీర్చకుండా కాలక్షేపం చేస్తుందని విమర్శించారు. రైతులకు బోనస్, కౌలు రైతులకు రుణమాఫీ, రైతుబంధు, రైతు భరోసా, యువతకు ఉద్యోగాలు, మహిళల ఖాతాల్లో డబ్బులు వేస్తామన్నారు.. ఎక్కడో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. అదేవిధంగా తాము అధికారంలోకి రాగానే అవినీతికి పాల్పడిన బీఆర్ఎస్ నాయకులను జైల్లో పెడతామన్న హామీ ఏమైందని ధ్వజమెత్తారు. విద్యుత్ కోతలు, కాళేశ్వరం, ఈ రేసుల విషయంలో హడావిడి చేసి ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. లోలోపల కాంగ్రెస్ – బిఆర్ఎస్ లు కుమ్మక్కయ్యాయని దానిని కప్పి పుచ్చుకునేందుకే బిజెపి విమర్శిస్తున్నాయని ఆరోపించారు.

**మోదీ వెంట అభివృద్ధి..**

ప్రధాని మోదీ తెలంగాణకు అభివృద్ధిని వెంట తీసుకొస్తున్నారని గుజ్జల ప్రేమేందర్ రెడ్డి వెల్లడించారు. వికసిత తెలంగాణ లక్ష్యంగా ఆయన ఇక్కడికి వస్తున్నారన్నారు. ఇప్పటికి 15 లక్షల కోట్ల రూపాయలను అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఇచ్చిందని స్పష్టం చేశారు. దేశమంతటా బిజెపి విజయంతో దూసుకుపోతుందని, తెలంగాణలో కూడా బిజెపి ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే తెలంగాణలో జాతీయ రహదారులు, రైల్వే స్టేషన్ లో పునరుద్ధరణ, రైతులకు నిధులు, మెడికల్ కళాశాల అభివృద్ధి వంటివి జరిగాయని వెల్లడించారు. మహిళా రిజర్వేషన్లను వ్యతిరేకించి, పునర్విభజనను అడ్డుకున్న కాంగ్రెస్ కు బుద్ధి చెప్పి బిజెపి ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా అధ్యక్షుడు పతంగి రాజభూపాల్ గౌడ్, నేతలు అందే బాబయ్య, శ్రీ వర్ధన్ రెడ్డి, కక్కునూరు వెంకటేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు..

# కేటీఆర్.. ఓ "డ్రగ్" డాన్..







**నాడు రైతులను ముంచి నేడు మొసలి కన్నీరా..**

**ఉరివేస్తే ఉరే అన్న పార్టీ ఆ నేడు మాట్లాడేది..**

**బీఆర్ఎస్ హయాంలో ఎనిమిది వేల మంది రైతుల ఆత్మహత్యలు..**

**మరోసారి సీఎం రేవంత్ గురించి మాట్లాడితే ఖబడ్దార్..**

**షాద్ నగర్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హెచ్చరిక..**

**సీఎల్పీ కార్యాలయంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డితో కలిసి మీడియా సమావేశం**

మన దునియా,షాద్ నగర్:మే 06

వరి వేస్తే ఉరే అంటూ ఆనాడు రైతులను వంచించారు.. వేలాది మంది రైతుల ఆత్మహత్యలకు కారణమయ్యారు.. ఈరోజు రైతుల కోసం 24 గంటలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తిడతారా..? కాంగ్రెస్ పని తీరుపైనే మాట్లాడతారా..? డ్రగ్ డాన్ కెటీఆర్.. ఖబర్దార్.. అంటూ రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హెచ్చరించారు. హైదరాబాద్ సీఎల్పీ కార్యాలయంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ వ్యాఖ్యలలను నిరసిస్తూ సీఎల్పీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ ఎమ్మెల్యే, విప్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ.. డ్రగ్ మాఫియాగా, వైన్స్ మాపియాగా, ఇసుక మాఫియాగా పేరు ఉన్న కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో అసలు రైతుల కోసం చేసింది ఏమీ లేదని స్పష్టం చేశారు. 2017లో ఖమ్మం జిల్లాలో వ్యవసాయ మార్కెట్లో రైతులు మిర్చికి మద్దతు ధర కోసం ఆందోళన చేస్తే వారిని జైలు పాలు చేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదని అన్నారు. యాసంగిలో వరి మీద ఆధారపడే రైతులకు మద్దతుగా ఉండాల్సింది పోయి "వరి వేస్తే ఉరి" వేసుకున్నట్లే అంటూ భయపెట్టిన చరిత్ర కేసీఆర్ దని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలోనే వ్యవసాయం సక్రమంగా సాగక, అప్పుల పాలై 6 నుంచి 8 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోవాల్సి వచ్చిందని ఆరోపించారు. 2017లో రాజన్న సిరిసిల్ల జిల్లాలో అక్రమ ఇసుక రవాణాపై ప్రశ్నించిన రైతులను, దళితులను పోలీసుల చేత కొట్టించి థర్డ్ డిగ్రీ ఇప్పించిన చరిత్ర మీ పార్టీ సొంతమన్నారు. ఉదండాపూర్ భూ నిర్వాసితులకు పరిహారాలు ఇవ్వకుండా వేధించిన చరిత్ర వీళ్ళకు ఉందన్నారు. నాలుగు విడతల్లో రుణమాఫీ అంటూ అసంపూర్తిగా రుణమాఫీ చేస్తే అది రైతుల వడ్డీలకు కూడా సరిపోలేదని పేర్కొన్నారు. రైతుల కోసం నిరంతరం సేవలు అందిస్తూ అన్ని విధాల ఆదుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోలికి వస్తే ఊరుకునేది లేదని ఈ సందర్భంగా కేటీఆర్ ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు..

# పంజాబ్‌లో రెండు భారీ పేలుడు ఘటనలు..




**అప్రమత్తమైన భద్రతా దళాలు..**

**మన దునియా,పంజాబ్:మే 06**

పంజాబ్: రెండు వేర్వేరు ప్రాంతాల్లో పేలుడు ఘటనలు పంజాబ్ వ్యాప్తంగా కలకలం సృష్టించాయి. నిన్న (బుధవారం) రాత్రి జలంధర్, అమృత్‌సర్ ప్రాంతాల్లో ఒక్కసారిగా పేలుళ్లు జరగడంతో భద్రతా దళాలు అప్రమత్తమయ్యాయి. మొదట జలంధర్‌లోని సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) ప్రధాన కార్యాలయం వెలుపల పేలుడు జరగగా.. గంటల వ్యవధిలోనే అమృత్‌సర్ ఖాసా ప్రాంతంలోని సైనిక శిబిరానికి సమీపంలో మరో పేలుడు జరిగింది. జలంధర్‌లో బుధవారం రాత్రి సుమారు 8:15 గంటల ప్రాంతంలో పార్క్ చేసిన ద్విచక్రవాహనం పేలిపోయింది. బీఎస్ఎఫ్ పంజాబ్ ప్రధాన కార్యాలయం బయట పార్క్ చేసిన స్కూటర్ ఒక్కసారిగా బ్లాస్ట్ అయింది. ఈ పేలుడు ఘటన స్థానికంగా భయాందోళనలు సృష్టించింది. అయితే, ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అధికారులు సహా అందరూ ఊపిరి పీల్చుకున్నారు. జలంధర్ ఘటన జరిగిన కొన్ని గంటలకే అమృత్‌సర్‌లోని ఖాసా ప్రాంతంలో మరో పేలుడు సంభవించింది. రాత్రి సుమారు 10:30 గంటల ప్రాంతంలో సైనిక శిబిరం సమీపంలో పేలుడు జరిగింది. పేలుడు ధాటికి క్యాంపస్ గోడలు కంపించాయి. దీని శబ్దం సుమారు కిలోమీటరు పైగా వినిపించిందని స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో కూడా ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్లు అధికారులు నిర్ధారించలేదు. ఈ రెండు సంఘటనలతో స్థానిక పోలీసులు, భద్రతా దళాలు అప్రమత్తమయ్యాయి. ఘటనా స్థలాలకు చేరుకుని పేలుళ్లకు గల కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు. మరోవైపు ఫోరెన్సిక్ బృందాలు రంగంలోకి దిగి సాక్ష్యాలను సేకరిస్తున్నాయి. ఈ రెండు పేలుళ్ల మధ్య ఏదైనా సంబంధం ఉందా? అనే విషయాన్ని కనిపెట్టేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. దీంతో పేలుడు జరిగిన ప్రాంతాలు సహా పంజాబ్ వ్యాప్తంగా అధికారులు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు..

# పాఠశాల బస్సులను ఇతర అవసరాలకు వాడితే కఠిన చర్యలు






**తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ ఆదేశం**

**మన దునియా,ఉమ్మడి,నిజామాబాద్ జిల్లా:మే 06 ప్రతినిధి,**

నిజామాబాద్ జిల్లా: తెలంగాణలోని ప్రైవేట్ పాఠశాల బస్సుల వినియోగం పై ఎడ్యుకేషన్ కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాల బస్సులను కేవలం విద్యార్థుల రవాణా మరియు విద్యకు సంబంధించిన బటానికల్ టూర్స్ ఎక్స్కర్షన్లు వంటి విద్యార్థుల పర్యటనలకు ఉపయోగించాలని, పెళ్లిళ్లు లేదా ఇతర ప్రైవేట్ కార్యక్రమాలకు వాడకూడదని కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ మేరకు ఆయన పాఠశాల విద్యాశాఖ అధికారులకు అధికారిక లేఖ రాశారు. ప్రభుత్వ వనరులను దుర్వినియోగం చేయడం నిబంధనలకు విరుద్ధమని, ఇది విద్యార్థుల భద్రత మరియు జవాబుదారీతనంపై ప్రభావం చూపుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్, వాణిజ్య లేదా వివాహాది శుభకార్యాలకు ఈ వాహనాలను కేటాయించకూడదన్నారు అయితే ప్రస్తుతం మాత్రం అనేక ప్రైవేట్ పాఠశాలలు వేసవి సెలవులు వచ్చాయంటే చాలు తమ తమ ప్రైవేట్ బస్సులను ఇతర వాహనాలను శుభకార్యాలకు ఇతరత్రా ప్రైవేట్ అవసరాలకు వినియోగిస్తున్నారు అంతేకాకుండా కొందరైతే స్కూల్ బస్సులను వేసవి సెలవులలో శుభకార్యాలకు ఇస్తూ సొమ్ము చేసుకుంటున్నారు అధికారుల ఆదేశాలు ఎంత మేరకు అమలు అవుతాయో వేచి చూడాల్సిందే మనం


AKUNURI MURALI, IAS (Retd)
Chairperson
Telangana Education Commission

3rd Floor, Rajiv Vidya Mission Building, SCERT Compound, Basheerbagh, Hyderabad-500 001.
Tel : (O) 040-29551536
E-mail:tectelangana@gmail.com

Lr. No.285/TEC/2026 Dt: 04/05/2026

Dear Giridhar garu,

Sub: Telangana Education Commission - Restriction on Use of School Buses for Non-Educational Purposes – Reg.
@@@

It has come to the notice of the Telangana Education Commission that Telangana Public School buses are being used for purposes other than student transportation, including for weddings and other non-educational activities.

In this regard, you are hereby instructed that Telangana Public School buses must be used strictly and exclusively for the purpose of picking up and dropping students to and from school and occasionally for official educational study visits. Under no circumstances should these vehicles be utilized for private, commercial, or any non-educational purposes.

Such misuse not only violates established norms but also raises concerns regarding safety, accountability, and proper utilization of public resources. You are requested to ensure strict compliance with this directive and to take necessary measures to prevent any recurrence of such practices.

Sincerely
Akunuri Murali
AKUNURI MURALI
IAS (Retd.)
Chairperson
Telangana Education Commission

To
Shri. S. Giridhar
Head of the School – Arutla TPS
Government of Telangana

Copy to:
1) DEO, Rangareddy
2) DEO, Nagarkurnool
3) Head Master TPS, Manchala,
4) Head Master TPS, Vangoor
5) Head Master TPS, Polkampally

# తప్పుడు కేసులపై విచారణ జరపండి

**ఈ నెల 15 లోగా నివేదిక ఇవ్వండి**

**నందిగామ పోలీసులపై వచ్చిన ఫిర్యాదుపై షాద్ నగర్ డీసీపీకి పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ నోటీసులు**

**రంగాపూర్ గ్రామానికి చెందిన కొంగర మహేష్, యదమ్మ, శేఖర్, వెంకటేష్‌లు తమపై పోలీసులు తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారంటూ పోలీసులపై ఫిర్యాదు..**

**సీఐ పి. ప్రసాద్, ఏఎస్ఐ కె. శ్రీనివాస్, ఎస్ఐ ఎం. గోపాలకృష్ణలు తమను వేధిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్న బాధితులు**

**మన దునియా,షాద్ నగర్: రంగారెడ్డి జిల్లా:మే 06**

షాద్ నగర్: రంగారెడ్డి జిల్లా నందిగామ పోలీసులపై వచ్చిన తీవ్రమైన ఆరోపణల నేపథ్యంలో జిల్లా పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ (హైదరాబాద్ రీజియన్) కీలక ఆదేశాలు జారీ చేసింది. బాధితులు సమర్పించిన ఆధారాలను పరిశీలించిన అథారిటీ చైర్మన్ కె. సుదర్శన్, సభ్యులు, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి ఈ నెల 15 (మే 15, 2026) లోగా నివేదిక సమర్పించాలని షాద్ నగర్ జోన్ డీసీపీని ఆదేశించారు.కేసు వివరాల్లోకి వెళితే... రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన కొంగర మహేష్, యదమ్మ, శేఖర్, వెంకటేష్‌లు తమపై పోలీసులు తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారంటూ మార్చి 23న పోలీస్ కంప్లైంట్స్ అథారిటీని ఆశ్రయించారు. నందిగామ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న సీఐ పి. ప్రసాద్, ఏఎస్ఐ కె. శ్రీనివాస్, ఎస్ఐ ఎం. గోపాలకృష్ణలు తమను వేధిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితులపై తప్పుడు ఎఫ్ఐఆర్ (క్రైమ్ నెం. 112/2025) నమోదు చేయడం, ఫిర్యాదు తేదీలను తారుమారు చేయడం, ఫోర్జరీ సంతకాలతో ఛార్జ్ షీట్ దాఖలు చేయడమే గాకుండా బాధితుల నుండి ద్వారా లంచాలు వసూలు చేశారని ఆరోపించార్ను రాజకీయ ఒత్తిళ్లతో నిందితులకు కొమ్ముకాస్తూ ఆధారాలు సమర్పించినా కేసు నమోదు చేయకుండా కంప్లైంట్ చేసిన తమపైనే తప్పుడు కేసులు పెడుతున్నారని బాధితులు వాపోయారు. ఈ ఆరోపణలను తీవ్రంగా పరిగణించిన అథారిటీ...క్రైమ్ నెం. 112/2025 రిజిస్ట్రేషన్ ఛార్జ్ షీట్ సమర్పించిన పరిస్థితులు...బాధితులు గతంలో ఇచ్చిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలు...లంచం వసూలు, ఫోర్జరీ సంతకాలపై పోలీసుల పాత్ర వంటి అంశాలపై విచారణ జరిపి నిర్దేశించిన గడువులోగా వాస్తవాలతో కూడిన నివేదికను అందజేయాలని షాద్ నగర్ డీసీపీని అథారిటీ నోటీసులో స్పష్టం చేసింది.సుప్రీంకోర్టు (2020) ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం న్యాయ శాఖ జీఓ నంబర్ 46 జారీ చేసింది. పోలీసుల క్రిమినల్ మిస్ కండక్ట్ పై వచ్చే పిర్యాదులపై విచారణ జరిపేందుకు రిటైర్డ్ జడ్జి అధ్యక్షతన పోలీస్ కంప్లైంట్స్ అథారిటీస్ ఏర్పాటైన సంగతి తెలిసిందే..



నందిగామ నూతన పోలీస్‌స్టేషన్ భవనం

## ప్రసన్నాంజనేయ స్వామి నీ దర్శించుకున్న పశ్చిమ ఎమ్మెల్యే నాయినిరాజేందర్ రెడ్డి

**మన దునియా, హనుమకొండ:**



ప్రసన్నాంజనేయ స్వామి పద్మాక్ష గుడి లో జరిగిన బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు దివి 6-5-2026 బుధవారము రోజున ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం పద్మాక్షి రోడ్ హనుమకొండ నందు స్వామివారికి ఉదయము పంచామృత అభిషేకము అలంకరణ అర్చనలు అలంకరణ దేవాలయ అర్చకులు ఆరుట్ల రామాచార్యులు భాస్కరాచార్యులు కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించినారు బ్రహ్మోత్సవాల 5రోజు రుద్ర నవగ్రహ హోమము సీతారామచంద్రస్వామి కి ఘటాభిషేకం 108 కళాశాలతో పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు సీతారామచంద్రస్వామి వారికి గట్టాభిషేకం ఘనంగా జరిపించడమైనది దేవాలయ పక్షాన పూర్ణ కుంభ స్వాగతం పలుకుతూ దేవాలయ కమిటీ పక్షన సత్కరించ నైనది ఇది కార్యక్రమంలో 10 డివిజన్ కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు ఏడవ డివిజన్ కార్పొరేటర్ శ్రీనివాసు హనుమకొండ సీఐ శివకుమార్ తోట పవన్ దేవాలయ చైర్మన్ బెండల అర్జున్ రావు అన్నదనం కమిటీ అధ్యక్షులు గందె కృష్ణ ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు మధ్యాహ్నము 12 గంటలకు భజన కార్యక్రమం అనంతరము బిక్ష ఏర్పాట్లు చేయనిది దాదాపు 500 మందికి బిక్ష ఏర్పాటు చేస్తున్నాము భక్తుల సహాయ సహకారాలతో ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించుచున్నాము అన్నదాన కమిటీ కర్రు దశరథ్ కుమార్ గంద్రతి సుధాకర్ సత్యం వంశీ లక్ష్మణ్ సైశీన్ల శ్రీకాంత్ గణేష్ తదితరులు పాల్గొన్నారు

## రైతు సంక్షేమమే మా లక్ష్యం రైతు అభివృద్ధికె మా కట్టుబాటు టిఆర్ఎస్ ములుగు జిల్లా ఇన్చార్జ్ బడే నాగజ్యోతి

**మన దునియా, వాజేడు,మే 6**



ఈరోజు హనుమకొండలో జరిగిన రైతు సంఘం సభను విజయవంతం చేసిన ములుగు జిల్లా బి ఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపిన బి ఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి రైతుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన రైతు సంగ్రామ్ సభ కోసం ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా వచ్చిన ప్రతి ఒక్క రైతుకు టిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు నా హృదయపూర్వక అభినంద నలు సభ విజయానికి అహర్నిశలు శ్రమించిన నాయకులు కార్యకర్తలు రైతు సహోదరులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాను

## రాష్ట్ర కల్లుగీత కార్మికుల సహకార కార్పొరేషన్ చైర్మన్ గా బాడ్సీ శేఖర్ గౌడ్ నియామకం పట్ల ఎమ్మెల్యే భూపతి రెడ్డి హర్షం

**ఎమ్మెల్యేనుమర్యాదపూర్వకంగా కలిసిన శేఖర్ గౌడ్**

**శాలువాతో సత్కరించి అభినందించిన ఎమ్మెల్యే**

**మన దునియా,ఉమ్మడి,నిజామాబాద్ జిల్లా:మే 06 ప్రతినిధి**



నిజామాబాద్ జిల్లా రాష్ట్ర కల్లుగీత కార్మిక సహకార కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాడ్సి శేఖర్ గౌడ్ ను నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే .భూపతి రెడ్డి ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మిఠాయిలు తినిపించి ఆనందం వ్యక్తంచేశారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. పార్టీలో కష్టపడ్డ వారికి ఉన్నతమైన స్థానాలు దక్కుతాయనడానికి ఇదే నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు అమృతాపూర్ గంగాధర్, ప్రధాన కార్యదర్శులు పొలసాని శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, రాంచందర్ గౌడ్, డివిజన్ నంబర్ 1 కార్పొరేటర్ అగ్గు భోజన్న,ధర్మాగౌడ్,హన్మండ్లు, ఆయా గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## ఆంధ్రప్రదేశ్ , తెలంగాణలో విభిన్న వాతావరణం

**మన దునియా,ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ:మే 06**



ఆంధ్రప్రదేశ్ , తెలంగాణలో విభిన్న వాతావరణం తెలుగు రాష్ట్రాల్లో విభిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఉమ్మడి మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తున్నాయి. పెద్దపల్లి జిల్లా మంథనిలో కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వడ్లు, మొక్కజొన్నలు తడిసిపోయాయి. సిద్దిపేట జిల్లా గజ్వేల్, జగదేవ్‌పూర్ ప్రాంతాల్లో మొక్కజొన్న, పొద్దుతిరుగుడు పంటలు నీటిపాలయ్యాయి. వచ్చే రెండు, మూడు రోజులు తెలంగాణలో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గుతాయని వాతావరణ శాఖ తెలిపింది.

## వాజేడు మండల కేంద్రంలోని జగన్నాధపురం గ్రామం లో అక్రమ బెల్ట్ షాపులు బెడద మితిమీరుతుందని ఆందోళన చెందుతున్న గ్రామస్తులు

**మన దునియా, వాజేడు ,మే 6**



జగన్నాధపురం గ్రామంలో బెల్ట్ షాపులు కలకలం రేపుతుందని వినతి పత్రం ఇస్తున్న గ్రామస్తులు గ్రామంలో మద్యం విక్రయాల వల్ల యువత పెడ తోవ పడుతున్నారని శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని ఎస్ఐ జక్కుల సతీష్ కు వినతి పత్రం అందజేశారు వెంటనే వీటిని అరికట్టాలని కోరారు చంటమ్మ పుష్ప పెదబాబు ఫకీర్ జ్యోతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ కానిస్టేబుల్ వేధింపులకు బలైన మరో పోలీస్ ముదిరాజ్ బిడ్డ...

**ఆత్మహత్యకు కారకుడైన పోలీస్ కానిస్టేబుల్ ను అరెస్ట్ చేయకపోవడానికి కారణం ఏంటి?**

**బిమెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్**

**మన దునియా,జయశంకర్ భూపాలపల్లి జిల్లా,గోరుకొత్తపల్లి: మే 06**



రక్షించాల్సిన పోలీసు వ్యవస్థలో పని చేస్తున్న మహిళా పోలీస్ బలి అయిన సంఘటన..ఇది జరిగే నేటికీ పది రోజులు దాటుతున్న ఇప్పటివరకు నిందితున్ని చట్టపరంగా శిక్షించకుండా తాత్సర్యం చేయటం దేనికి సంకేతం అని, పోలీసులకు ఒక న్యాయం? సామాన్య ప్రజలకు ఒక న్యాయమా? అని మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ సపోర్ట్ చేస్తాను తెలంగాణ) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు.వివరాల్లోకెళ్తే భూపాల్ పల్లి జిల్లా, రేగొండ మండలం, గోరుకొత్తపల్లి గ్రామానికి చెందిన సాధు సంగీత,జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు...తన సహచర ఉద్యోగి, కాళేశ్వరం కు చెందిన తాండ్ర శ్రీధర్ రావు వేధింపులే తన చావుకు కారణమని సూసైడ్ నోట్ రాసి మరణించి ఇప్పటికీ వరకు పది రోజులు దాటిన నిందితుడినీ శిక్షించకుండా తాత్సర్యం చేయడం దీనికి సంకేతం అని? ఇప్పటి వరకు నిందితుడు తప్పించుకొని తిరుగుతున్నాడని! చట్టపరంగా తాండ్ర శ్రీధర్ రావును వెంటనే శిక్షించి, మరణించిన సాధు సంగీత కుటుంబానికి శాఖాపరంగా ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని,ఇలా చేస్తేనే చట్టానికి గౌరవం ఉంటుందని! ఎంతైనా డిపార్ట్మెంట్ ఉద్యోగి అయినంత మాత్రాన ఇంత తాత్సార్యం చేయడం ఏమిటని ? మెపా డిమాండ్ చేస్తుందనీ మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ రాష్ట్ర కమిటీ అన్నారు.సాదు సంగీత కుటుంబానికి మెపా అండగా ఉంటుందని, న్యాయం జరిగే వరకు పోరాడుతుందని పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు.

## ఎస్ఐ కాళ్లు పట్టుకున్నా వదల్లేదు: బాధితుడి భార్య

**మన దునియా,నల్గొండ జిల్లా శాలిగౌరారం:మే 06**

నల్గొండ జిల్లా శాలిగౌరారం పిఎస్ లో 'థర్డ్ డిగ్రీ' జరిగిందని బాధితులు చేస్తోన్న ఆరోపణలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. అకారణంగా తన భర్తను కొట్టొద్దని, పిల్లలతో కలిసి ఎస్సై కాళ్లు పట్టుకొని వేడుకున్నా కనికరించలేదని బాధితుడి భార్య ఆవేదన వ్యక్తం చేశారు. మహిళనని కూడా చూడకుండా తనను అసభ్య పదజాలంతో దూషించారని కన్నీరుమున్నీరైంది. ఈ అమానుష ఘటనపై న్యాయం కోరుతూ బాధితులు డిజిపి,ఎస్పీ సహా మానవ హక్కుల సంఘాన్ని ఆశ్రయించారు.



# చెప్పా పెట్టకుండా తీసేస్తారా..!?

**పార్టీకి చేసిన సేవలకు ఇచ్చే మర్యాద ఇదేనా?**


**అభిప్రాయం సేకరణ ఉండదా**

**అంతా సమన్వయ కమిటీనే అయితే పార్టీలో కార్యకర్తలు ఎందుకు..?**

**షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంకల్ల చెన్నయ్య**

**మన దునియా,షాద్ నగర్:మే 06**

షాద్ నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షుల పదవుల ప్రక్షాళనలో భాగంగా గతంలో సేవలందించిన వారికి ఇలాంటి సమాచారం లేకుండా కార్యకర్తల అభిప్రాయం తీసుకోకుండా సమన్వయ కమిటీల పేరిట నూతన అధ్యక్షులు ఎంపిక సరైన చర్య కాదంటూ కాంగ్రెస్ పార్టీ షాద్ నగర్ పట్టణ అధ్యక్షులు కొంకల్ల చెన్నయ్య పెదవి విరిచారు. సోషల్ మీడియాలో మీడియాలో జరుగుతున్న ప్రచారంపై ఆయన స్పందించారు. కాంగ్రెస్ పార్టీకి ఎంతోకలంగా సేవలు అందిస్తూ వస్తున్నామని తనతో పాటు నరేందర్ నాయకులు కూడా పార్టీకి సేవలు అందించాలని ఇప్పుడు ప్రక్షాళన పేరిట చెప్పాకుండా తొలగిస్తున్నారన్న ప్రచారం ఆవేదనకు గురి చేస్తుందని చెన్నయ్య పేర్కొన్నారు. 1988 – 89లో ఖైరతాబాద్ నేత పి జనార్ధన్ రెడ్డి వెంట యువజన కాంగ్రెస్ లో చేరి మొదట సేవలు అందించడం జరిగిందని గుర్తు చేశారు. ఆ తర్వాత షాద్ నగర్ పట్టణ బిసి సెల్ విభాగం అధ్యక్షుడిగా సేవలు అందించినట్లు తెలిపారు. 1999లో ఎంపీటీసీగా భారీ మెజార్టీతో గెలుపొంది మండల పరిషత్ వైస్ చైర్మన్ పదవిని చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఆ తర్వాత షాద్ నగర్ మేజర్ గ్రామపంచాయతీలో వార్డు సభ్యుడుగా కొనసాగానని, మళ్లీ మున్సిపాలిటీ ఏర్పాటు అయ్యాక తన వాడు కౌన్సిలర్ గా గెలుపొందానని తెలిపారు. ఆ తరువాత తన సేవలను గుర్తించి నాలుగేళ్ల క్రితం కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉండి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో షాద్ నగర్ పట్టణ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించానని గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గెలుపుకు తన వంతు కృషి చేశానని పేర్కొన్నారు. పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు ఎల్లప్పుడు క్రమశిక్షణతో పని చేయడం జరిగిందన్నారు. గత మున్సిపాలిటీ ఎన్నికల్లో తనకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకున్నా పార్టీకి ఎంతో నమ్మకంగా ఉంటూ పెద్దల అభిప్రాయాన్ని స్వీకరించానని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహా యాదవ్, సీనియర్ నేత కాశీనాథ్ రెడ్డి మరేందరో టికెట్ రానీ సమయంలో తనకు పార్టీ అండగా ఉంటుందని ఇలాంటి భయం ఒడిదుడుకులు అవసరం లేదని భరోసా ఇచ్చారని అయితే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రక్షాళనలో భాగంగా చెప్పాపెట్టకుండా కార్యకర్తల అభిప్రాయాలు తీసుకోకుండా తమను పదవుల నుండి ఎలా తొలగిస్తారని చెన్నయ్య ప్రశ్నిస్తున్నారు. పార్టీకి సేవలు అందించిన వారిపట్ల కనీస గౌరవం పాటించాలని పేర్కొన్నారు. సమన్వయ కమిటీల పేరిట ఏకపక్ష నిర్ణయాలు పార్టీకి అంత మంచిది కాదని ఈ సందర్భంగా చెన్నయ్య సూచించారు. కార్యకర్తలు అదేవిధంగా పదవుల్లో కొనసాగిన తమతో సమావేశాలు పెట్టకుండా తమ అభిప్రాయాలు తీసుకోకుండా కొత్తవారిని నియమిస్తూ అధిష్టానానికి నివేదికలు పంపడం జరిగితే అది పూర్తిగా ఏకపక్షం అవుతుందని చెన్నయ్య వ్యతిరేక గళం విప్పారు. అదేవిధంగా ప్రక్షాళన జరిగినప్పుడు అందరిని మార్చాలనుకున్నప్పుడు కొత్తూరు అంశంలో మరో విధంగా స్పందించడం ఏమిటని చెన్నయ్య అసంతృప్తి వ్యక్తం చేశారు..



# అర్ధశతాబ్దం సేవలకు ముగింపు గౌడ సంఘానికి దిక్సూచి కోల్పోయాం

- **తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు తోటకూరి శ్రీకాంత్ గౌడ్, గౌరవ అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ భావోద్వేగ నివాళి**

**మన దునియా,మల్లంపల్లి:మే 06**



మల్లంపల్లి మండల కేంద్రంలోని గౌడ సంఘం సొసైటీకి అర్ధశతాబ్దం పాటు అంకితభావంతో అధ్యక్షుడిగా సేవలందించిన పెరుమండ్ల రామచంద్ర గౌడ్ గారి మరణం గౌడ సమాజానికి తీరని లోటుగా మారింది. గత 50 సంవత్సరాలుగా సొసైటీ అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి, నిబద్ధత, నాయకత్వం ఎప్పటికీ మర్చిపోలేనివిగా నిలిచాయి.ఈ సందర్భంగా ఆయన పార్థివ దేహానికి పూలమాలలు అర్పించి నివాళులర్పించిన తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు తోటకూరి శ్రీకాంత్ గౌడ్, గౌరవ అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.జిల్లా అధ్యక్షుడు తోటకూరి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ "రామచంద్ర గౌడ్ గారు గౌడ సమాజానికి ఒక దిక్సూచి. తన జీవితాన్ని పూర్తిగా సంఘ సేవకే అంకితం చేసి, తరతరాలకు మార్గదర్శకుడిగా నిలిచారు. ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగడం మనందరి బాధ్యత" అని అన్నారు.గౌరవ అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ "అర్ధశతాబ్దం పాటు సంఘాన్ని ముందుకు నడిపించిన నాయకుడు రామచంద్ర గౌడ్. ఇలాంటి అంకితభావం, నిబద్ధత కలిగిన నాయకుడు మరొకరు రావడం చాలా అరుదు. ఆయన మరణం గౌడ సమాజానికి అపూర్వమైన లోటు" అని భావోద్వేగంగా పేర్కొన్నారు. రామచంద్ర గౌడ్ గారి సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను కొనసాగించడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని నాయకులు తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మల్లంపల్లి మండల సాధన సమితి అధ్యక్షులు గోల్కొండ రాజు, కల్లుగీత కార్మికుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి కక్కర్ల సాంబయ్య గౌడ్ , బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తి హరీష్ గౌడ్, గౌడ సంఘం నాయకులు వడ్లకొండ రఘుగౌడ్, రాపర్తి ప్రవీణ్ గౌడ్,తూర్పాటి సమ్మయ్య తూర్పాటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కమలాపూర్‌లో బెల్ట్ షాపులపై పూర్తి నిషేధం

**ఉల్లంఘిస్తే రూ.2 లక్షల వరకు జరిమానా**

**మన దునియా ప్రతినిధి కమలాపూర్**

హనుమకొండ జిల్లా కమలాపూర్ గ్రామ పంచాయతీ కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామ పరిధిలో అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధిస్తూ ఈ నెల 15వ తేదీ నుంచి అమల్లోకి వచ్చేలా ఆదేశాలు జారీ చేసింది. గ్రామంలో మద్యం విక్రయాలను నియంత్రించి ప్రజల ఆరోగ్యం, శాంతిభద్రతలను కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పంచాయతీ అధికారులు వెల్లడించారు.పంచాయతీ ప్రకటన ప్రకారం, ఈ నెల 14వ తేదీ వరకూ బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారు స్వచ్ఛందంగా మూసివేయాలని సూచించారు. అనంతరం 15వ తేదీ నుంచి ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయాలు కొనసాగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.నిబంధనలను అతిక్రమించిన వారిపై మొదటిసారి పట్టుబడితే రూ.10,000 వరకు జరిమానా విధించనున్నారు. అదే తప్పును పునరావృతం చేస్తే రూ.2 లక్షల వరకు భారీ జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు.గ్రామాభివృద్ధి, కుటుంబాల సంక్షేమం దృష్ట్యా ఈ నిర్ణయానికి గ్రామ ప్రజలు సహకరించాలని పంచాయతీ విజ్ఞప్తి చేసింది. అక్రమ మద్యం విక్రయాలను పూర్తిగా నిలిపివేయాలని పిలుపునిచ్చింది.ఈ నిర్ణయాన్ని స్థానికులు స్వాగతిస్తూ, గ్రామంలో శాంతిభద్రతలు మెరుగుపడి ఆరోగ్యకర వాతావరణం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




మన దునియా
RNI Number
మన అక్షరం - మన ప్రపంచం
మే । గురువారం । 7 । 2026


# ఉప్పల్, బెల్ట్ షాపుల సంపూర్ణ నిషేధం

**గ్రామపంచాయతీ కీలక నిర్ణయం,**
**ఉల్లంఘనకు కఠిన చర్యలు హెచ్చరిక**

**మన దునియా ప్రతినిధి కమలాపూర్**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామపంచాయతీ పరిధిలో అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపులపై సంపూర్ణ నిషేధం విధిస్తూ గ్రామపంచాయతీ పాలకవర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేసి, గ్రామంలో ఎలాంటి అనుమతి లేకుండా మద్యం విక్రయాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టనున్నట్లు స్పష్టం చేసింది. గ్రామంలో ఇటీవల కాలంలో బెల్ట్ షాపులు పెరిగిపోవడం, అక్రమ మద్యం విక్రయాలు విస్తరించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పంచాయతీ అభిప్రాయపడింది. ముఖ్యంగా శాంతిభద్రతల సమస్యలు తలెత్తడం, కుటుంబ కలహాలు పెరగడం, ఆరోగ్య సమస్యలు అధికమవడం వంటి పరిణామాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇప్పటికే ఈ అంశంపై ఏప్రిల్ 20, 2026న నిర్వహించిన గ్రామపంచాయతీ సమావేశంలో విస్తృతంగా చర్చించి ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు తెలిపారు. అనంతరం సంబంధిత శాఖలకు సమాచారం అందిస్తూ, వెంటనే అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. అక్రమంగా బెల్ట్ షాపులు కొనసాగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానాలు విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. గ్రామంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ఎలాంటి అనధికార మద్యం విక్రయాలను సహించబోమని స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమం దృష్ట్యా తీసుకున్న ఈ నిర్ణయానికి గ్రామస్థులు సహకరించాలని గ్రామపంచాయతీ విజ్ఞప్తి చేసింది.


గ్రామపంచాయతి కార్యాలయము, ఉప్పల్
మం॥ కమలాపూర్, జి॥ హన్మకొండ, తెలంగాణ రాష్ట్రం.

Ref. No. GPU/25/2026 Date. 05.05.2026

ప్రొప్రేటర్,
వెంకటేశ్వర వైన్స్,
ఉప్పల్ గారికి,

విషయము:- గ్రా.పం.కార్యాలయము-ఉప్పల్ పరిధిలో బెల్ట్ షాపులను మూసివేయుట గురించి.
*****

పై విషయమును ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా తేది: 20.04.2026 రోజున జరిగిన ఉప్పల్ గ్రామపంచాయతి సాధారణ సమావేశములో గ్రామములోని ప్రజలకు మరియు మహిళలకు బెల్టు షాపులలో విపరీతంగా, ఎలాంటి సమయపాలనా లేకుండా విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తున్నందున గ్రామపంచాయతి పాలకవర్గం బెల్టు షాపులలో మద్యం విక్రయించ కూడదని ఏక గ్రీవముగా తీర్మాణము చేసియున్నారు.

కావున మీరు షాపులో తప్ప, బెల్టు షాపులకుగానీ మారే ఇతర షాపులకుగానీ అక్రమంగా మద్యం విక్రయించరాదు. అలా కాదనీ విక్రయించినట్లు తెలిసినచో మీ పై చట్ట ప్రకారం చర్యలు గైకొనబడునని తెలియజేస్తున్నాము. మరియు మీరు విక్రయించిన మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకొని మీపై, బెల్టు షాపుల యాజమానులపై కేసు నమోదు చేయుటకు సంబంధిత శాఖలకు ఫిర్యాదు చేయబడునని తెలియజేస్తున్నాము.

పంచాయతి కార్యదర్శి
గ్రా. పం. ఉప్పల్,
మం॥ కమలాపూర్, జి॥ హనుమకొండ

సర్పంచ్
గ్రా.పం. ఉప్పల్,
మం॥ కమలాపూర్, జి॥ హనుమకొండ

స్థానికులు కూడా ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, గ్రామంలో శాంతి భద్రతలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# పిడుగుల ముప్పు.. తెలంగాణకు భారీ వర్షాల అలర్ట్..!

**మన దునియా,హైదరాబాద్:మే 06**

తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ హెచ్చరికల ప్రకారం, రాబోయే 24 గంటల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో గంటకు 30--40 కి.మీ వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. మహబూబాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల ప్రజలు వాతావరణ మార్పుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరం లేకుండా బయటకు వెళ్లకూడదని, పిడుగుల సమయంలో చెట్లు, విద్యుత్ స్తంభాల వద్ద నిలవకూడదని హెచ్చరించారు.




# కేటీఆర్ వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్లున్నాయి: ఎమ్మెల్యే నాయిని రాజేందర్

**మన దునియా,హనుమకొండ,మే 06:**

కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ ఖండించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేటీఆర్ వ్యాఖ్యలు 'దయ్యాలు వేదాలు వల్లించినట్లు' ఉన్నాయని ఎద్దేవా చేశారు. శనివారం జరిగిన బీఆర్ఎస్ రైతు సంగ్రామ సదస్సుపై నాయిని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఒక నకిలీ విత్తనాలు అమ్మే ముఠా అని, వారి హయాంలో 7 వేల మంది రైతులు మరణించారని ఆయన గుర్తుచేశారు. రైతులపై ఎఫ్ఐఆర్ చేయించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని, రైతులను నట్టేట ముంచిన చరిత్ర వారిదని ధ్వజమెత్తారు. ధరణి పోర్టల్‌ను అడ్డంపెట్టుకుని రాష్ట్ర సంపదను దోచుకున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ మాట్లాడుతూ' స్క్రిప్ట్ రాసిస్తే చదవడం కాదు, దమ్ముంటే ఆధారాలతో మాట్లాడాలి. రాహుల్ గాంధీని విమర్శించే స్థాయా నీది?. ఒకప్పుడు మీ




కుటుంబం సోనియా గాంధీ చుట్టూ తిరిగారు. కేటీఆర్ వెంట ఉన్న వాళ్లంతా దోపిడీదారులే.. నా ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి హనుమకొండ చౌరస్తాకు వస్తావా? రైతులను నట్టేట ముంచింది బీఆర్ఎస్. నా ప్రశ్నలకు కాదు, ముందు నీ చెల్లెలు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వు' అని అన్నారు..

# సంఖ్యా బలం కావాలి..


**విజయ్‌కు గవర్నర్ అనుమతి నిరాకరణ**

**మన దునియా,తమిళనాడు,చెన్నై:మే 06**

చెన్నై: టీవీకే చీఫ్ విజయ్‌కు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ షాక్ ఇచ్చారు. తగినంత మెజారిటీ చూపించలేకపోవడంతో విజయ్ ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ అనుమతి నిరాకరించారు. ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేలు తప్పనిసరని గవర్నర్ స్పష్టం చేశారు. దీంతో తక్షణం ప్రభుత్వం ఏర్పాటుపై సస్పెన్స్ కొనసాగుతోంది. బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను విజయ్ కలుసుకున్నారు. కాంగ్రెస్ మద్దతు ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని, పలు పార్టీలుకూడా తమతో చేతులు కలుపనున్నాయని గవర్నర్‌కు విజయ్ వివరించినట్టు తెలుస్తోంది. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం అనంతరం అసెంబ్లీలో బలపరీక్ష నిరూపించుకుంటానని విజయ్ వివరించినట్టు తెలుస్తోంది. అయితే విజయ్ వివరణతో గవర్నర్ సంతృప్తి చెందలేదని తెలుస్తోంది. ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేల బలం అవసరం కాగా, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కలిసి టీవీకే వద్ద ప్రస్తుతం 112 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. విజయ్ రెండు సీట్లలో గెలవడంతో ఒక సీటును వదులుకోవడం అనివార్యం. దీంతో టీవీకే చేతిలో 107 మంది సభ్యుల బలం మాత్రమే ఉన్నట్టయింది. కాంగ్రెస్ బలం కూడా కలిపితే టీవీకే బల నిరూపణకు మరో 6 మంది ఎమ్మెల్యేలు అవసరం. ఏఐడీఎంకే 47 సీట్లలో గెలవగా, అందులోని ఒకవర్గం టీవీకే వైపు మొగ్గుచూపుతోంది. పీఎంకే-4, ఐయూఎంఎల్-2, సీపీఐ-2, సీపీఎం-2, డీఎండీకే, ఐఎంఎంకే చెరో సీటు కలిగి ఉన్నాయి. టీవీకేకు చిన్న పార్టీల నుంచి మద్దతు లభించే అవకాశాలు బలంగానే ఉన్నాయి. అయితే అధికారికంగా మద్దతు ఇస్తేనే సంఖ్యాబలాన్ని విజయ్ చూపించుకునే అవకాశం ఉంటుంది..




## ప్రజలో అవగాహనా సధస్సు ప్రభుత్వం చేయాలి :








సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో ములుగు జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో లో యాలం సర్వేష్ సెక్షన్ 26(1) ప్రకారం ప్రజలో ప్రభుత్వ అధికారులు అవగాహనా చేయాలి కనీసం తీఱ అంటే ప్రజలకి తెలియని దుస్థితి మాకు లోక జ్ఞనం తెలిసిన చుస్తునాం ఏ ప్రభుత్వ అధికారి అవగాహనా చేయలేదు, జాతీయ మానవ హక్కుల కమిటీ సోషల్ మీడియా సభ్యుడు, ముత్తెబోయిన మహేందర్ గౌరారపు చంద్రశేఖర్ చంద్రశేఖర్ వేస్తున్న ప్రశ్న, ఇకనైనా ప్రభుత్వ అధికారులరా మేలుకోండి,

## గ్రేటర్ వరంగల్ పాలకవర్గం వీడ్కోలు..

**మన దునియా,వరంగల్ తూర్పు:మే 06**




వరంగల్ మహానగర పాలక సంస్థ (జీడబ్ల్యూఎంసీ) పాలక వర్గానికి ఘనంగా వీడ్కోలు పలికారు. నగరంలోని వేంకటేశ్వర గార్డెన్‌లో కార్పొరేటర్లకు వీడ్కోలు సమావేశాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవాదాయ, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ ఎంపీ కడియం కావ్య కూడా పాల్గొన్నారు. ఇక ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కే.ఆర్. నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు కూడా హాజరై పాలక వర్గం చేసిన సేవలను కొనియాడారు. హనుమకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు చాహాత్ బాజ్ పాయ్, సత్య శారద, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి, ఉప కలెక్టర్ సంధ్యారాణి, ఉప మేయర్ రిజ్వానా, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, జీడబ్ల్యూఎంసీ పాలక వర్గం నగర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. కార్పొరేటర్లు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని అభినందించారు. అదే సమయంలో...., "మనమందరం రాబోయే రోజుల్లో ఎమ్మెల్యేలు, మంత్రులు అవుదాం" అంటూ కార్పొరేటర్ అభినవ్ భాస్కర్ చేసిన వ్యాఖ్యలు సమావేశంలో చర్చనీయాంశంగా మారాయి...రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అభినవ్ భాస్కర్ ఎమ్మెల్యే బరిలో దిగే సంకేతాలుగా ఈ వ్యాఖ్యలను కొందరు విశ్లేషిస్తున్నారు..

## ప్రసన్నాంజనేయ స్వామి నీ దర్శించుకున్న పశ్చిమ ఎమ్మెల్యే నాయినిరాజేందర్ రెడ్డి

**మన దునియా,హనుమకొండ:మే 06.**



ప్రసన్నాంజనేయ స్వామి పద్మాక్ష గుడి లో జరిగిన బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బుధవారము రోజున ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం పద్మాక్షి రోడ్ హనుమకొండ నందు స్వామివారికి ఉదయము పంచామృత అభిషేకము అలంకరణ అర్చనలు అలంకరణ దేవాలయ అర్చకులు ఆరుట్ల రామాచార్యులు భాస్కరాచార్యులు కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించినారు బ్రహ్మోత్సవాల 5రోజు రుద్ర నవగ్రహ హోమము సీతారామచంద్రస్వామి కి ఘటాభిషేకం 108 కళాశాలతో పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు సీతారామచంద్రస్వామి వారికి గట్టాభిషేకం ఘనంగా జరిపించడమైనది దేవాలయ పక్షాన పూర్ణ కుంభ స్వాగతం పలుకుతూ దేవాలయ కమిటీ పక్షన సత్కరించ నైనది ఇది కార్యక్రమంలో 10 డివిజన్ కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు ఏడవ డివిజన్ కార్పొరేటర్ శ్రీనివాసు హనుమకొండ సీఐ శివకుమార్ తోట పవన్ దేవాలయ చైర్మన్ బెండల అర్జున్ రావు అన్నదనం కమిటీ అధ్యక్షులు గందె కృష్ణ ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు మధ్యాహ్నము 12 గంటలకు భజన కార్యక్రమం అనంతరము బిక్ష ఏర్పాట్లు చేయనిది దాదాపు 500 మందికి బిక్ష ఏర్పాటు చేస్తున్నాము భక్తుల సహాయ సహకారాలతో ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించుచున్నాము అన్నదాన కమిటీ క్రరు దశరథ్ కుమార్ గండ్రతి సుధాకర్ సత్యం వంశీ లక్ష్మణ్ సైశీన్ల శ్రీకాంత్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ రైల్వే స్టేషన్‌లో పార్కింగ్ ఛార్జీల భారం.

**ప్రయాణికులపై పెరుగుతున్న ఆర్థిక భారం**

**మన దునియా,వరంగల్,మే 06**




వరంగల్ రైల్వే స్టేషన్ వద్ద పార్కింగ్ ఛార్జీలు ప్రయాణికులకు భారంగా మారుతున్నాయి. స్టేషన్ పార్కింగ్ ప్రాంగణంలో ద్విచక్ర వాహనాలకు కనీసం రూ.20 (రెండు గంటల వరకు) వసూలు చేస్తున్నారు. రెండు గంటలు దాటిన తర్వాత ప్రతి గంటకు రూ.10 చొప్పున అదనంగా వసూలు చేస్తున్నారు. దీంతో రోజంతా వాహనం నిలిపితే రూ.240 వరకు చార్జీలు వసూలు చేస్తున్నట్లు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వెళ్లి తిరిగి వచ్చే ప్రయాణికులకు పార్కింగ్ ఖర్చులు ట్రైన్ టికెట్ కంటే ఎక్కువగా పడుతున్నాయని అంటున్నారు. పార్కింగ్ ఫీజులపై ప్రశ్నించినప్పుడు సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. పార్కింగ్ పేరిట అధికంగా వసూలు చేస్తున్నారని, ఇది ప్రయాణికులపై అదనపు భారం మోపుతున్నదని అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో పార్కింగ్ ఛార్జీలను నియంత్రించాలని, స్పష్టమైన రేట్లు అమలు చేయాలని అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం


# ఆర్ బీ చౌదరి మృతికి ప్రముఖుల సంతాపాలు

**ఆర్బీ చౌదరి మృతి పట్ల పవన్, చిరంజీవి, రజనీకాంత్ సంతాపం**

**తాను నటించిన 'సుస్వాగతం' చిత్రాన్ని ఆయనే నిర్మించారన్న పవన్ కల్యాణ్**

**'గాడ్‌ఫాదర్'కు కలిసి పనిచేశామన్న చిరంజీవి**

**ఆర్బీ ఎందరో యువ దర్శకులకు అవకాశాలిచ్చారన్న రజనీకాంత్**



ప్రముఖ చలనచిత్ర నిర్మాత, సూపర్ గుడ్ ఫిల్మ్స్ అధినేత ఆర్బీ చౌదరి (76) అకాల మరణం చిత్ర పరిశ్రమను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ సమీపంలో నిన్న జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆయన దుర్మరణం పాలయ్యారు. ఈ వార్త తెలియగానే దక్షిణాది చిత్ర పరిశ్రమ తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది. పలువురు సినీ ప్రముఖులు ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ సోషల్ మీడియా వేదికగా సంతాపం ప్రకటించారు. చిత్ర పరిశ్రమకు ఆయన ఎంతో కృషి చేశారంటూ కొనియాడారు.ఆయన మరణం పట్ల ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తాను నటించిన 'సుస్వాగతం' చిత్రాన్ని ఆయనే నిర్మించారని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మెగాస్టార్ చిరంజీవి స్పందిస్తూ, "ఆర్బీ చౌదరి గారి ఆకస్మిక మరణ వార్త నన్ను తీవ్రంగా కలిచివేసింది. మేం కలిసి 'గాడ్‌ఫాదర్'కు పనిచేశాం," అని గుర్తుచేసుకున్నారు. సూపర్‌స్టార్ రజనీకాంత్, "నా స్నేహితుడు ఆర్బీ చౌదరి గొప్ప నిర్మాత. ఎందరో యువ దర్శకులకు అవకాశాలిచ్చారు" అని అన్నారు. "సూర్యవంశం, రాజా వంటి చిత్రాల్లో ఆయన బ్యానర్‌లో నటించడం నా అదృష్టం" అని వెంకటేశ్ అన్నారు. ఆర్బీ చౌదరి మరణ వార్త షాకింగ్ కు గురి చేసిందని విశాల్ పేర్కొన్నారు.

# వైరల్ అవుతున్న త్రిష పోస్ట్

**త్రిష పుట్టినరోజు సందర్భంగా వెల్లువెత్తిన శుభాకాంక్షలు**

**టీవీకే ఘన విజయంతో మరింత ప్రత్యేకంగా మారిన బర్త్ డే**

**విజయ్ ప్రభుత్వంలో త్రిష కీలక పాత్ర పోషించే అవకాశం**

నటి త్రిష పుట్టినరోజు వేడుకలు, ఆమె తాజా సోషల్ మీడియా పోస్టులు ప్రస్తుతం నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. సోమవారం తన పుట్టినరోజును పురస్కరించుకుని అభిమానులు, సినీ ప్రముఖులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలపడంపై త్రిష తాజాగా స్పందించారు. తనపై చూపిస్తున్న అపారమైన ప్రేమకు ధన్యవాదాలు తెలుపుతూ, ఇంతటి ఆదరణ పొందినందుకు ఎంతో సంతోషంగా ఉన్నానని ఆమె తన ఇన్‌స్టా స్టోరీలో ఒక ప్రత్యేక నోట్‌ను పంచుకున్నారు. తిరుమల తనకు అత్యంత ఇష్టమైన ప్రదేశమని ఆమె పేర్కొన్నారు. త్రిష షేర్ చేసిన తిరుమల వీడియోలు వైరల్ అవుతున్నాయి. మరోవైపు, త్రిష పుట్టినరోజు సందర్భంగా పలువురు సెలబ్రిటీలు చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. నటి రాధిక, వరలక్ష్మి శరత్‌కుమార్, ఛార్మి, మంచు లక్ష్మి వంటి వారు ఆమెకు విషెస్ తెలుపుతూ, ఈ ఏడాది పుట్టినరోజు ఆమెకు ఒక అద్భుతమైన కానుకను ఇచ్చిందని, ఇది ఆమె జీవితంలో చిరస్థాయిలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యల వెనుక రెండు రోజుల క్రితం వెలువడిన తమిళనాడు ఎన్నికల ఫలితాల ప్రభావం కూడా ఉంది. విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ 108 స్థానాలను కైవసం చేసుకుని ప్రభంజనం సృష్టించిన నేపథ్యంలో, త్రిషకు ఈ పుట్టినరోజు అత్యంత ప్రత్యేకంగా నిలిచిందనే చర్చ నడుస్తోంది. విజయ్ ప్రభుత్వంలో త్రిష కీలక పాత్ర పోషించబోతోందనే చర్చ జరుగుతోంది.



# తమిళనాడు అసెంబ్లీ రద్దు.. కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై సస్పెన్స్

**మన దునియా,చెన్నై, తమిళనాడు:మే 06**

చెన్నై: తమిళనాడులో టీవికే ప్రభుత్వం ఏర్పాటుపై ఓవైపు సస్పెన్స్ కొనసాగుతుండగా, మరోవైపు తమిళనాడు 16వ శాసనసభ (2021-26)ను గవర్నర్ రాజేంద్ర ఆర్లేకల్ బుధవారంనాడు రద్దు చేశారు. ఈనెల 5 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వచ్చినట్టు రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. నెల 7న ప్రభుత్వం ఏర్పాటు చేయాలని విజయ్ సారథ్యంలోని టీవీకే ఆలోచనగా ఉంది. ఇందుకు ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయి. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో ప్రమాణస్వీకారం మరింత జాప్యమయ్యే అవకాశం ఉంది. తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను విజయ్ కలిశారు. కాంగ్రెస్ ఇచ్చిన మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అనుమతి కోరారు. అయితే విజయ్ చూపిన సంఖ్యాబలంతో గవర్నర్ సంతృప్తి చెందలేదు. ప్రభుత్వం ఏర్పాటు టీవీకేకు తగినంత సంఖ్యాబలం లేదని భావించిన గవర్నర్ 118 మంది సభ్యులు సమకూరిన తర్వాత రావాలని సూచించినట్టు రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి.ఈ ఎన్నికల్లో టీవీకే 108 చోట్ల గెలిచింది. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 118 మంది సభ్యుల బలం సంపాదించలేకపోయింది. డీఎంకేతో పొత్తులో భాగంగా 5 సీట్లు గెలిచిన కాంగ్రెస్ పార్టీ విజయ్‌కు మద్దతు ప్రకటించింది. విజయ్ గెలిచిన రెండు సీట్లలో ఒక సీటును మినహాయిస్తే టీవీకే సంఖ్యాబలం 112కు చేరుకుంది. దీంతో మరో ఆరుగురి మద్దతు టీవీకేకు అవసరమైంది.

**మద్దతుకు అన్నాడీఎంకే నో..**

ప్రస్తుతం టీవీకేకు ఎవరు మద్దతు ఇవ్వనున్నారనే దానిపై సస్పెన్స్ కొనసాగుతోంది. విజయ్‌కు మద్దతిచ్చే అవకాశాలను అన్నాడీఎంకే బుధవారంనాడు నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. ఎడప్పాడి పళనిస్వామి నివాసంలో పార్టీ ఎమ్మెల్యేలు సమావేశమై టీవీకేకు సపోర్ట్ ఇవ్వరాదని నిర్ణయించారు. డీఎంకే భాగస్వామ్య పార్టీ అయిన వీసీకే మద్దతును టీవీకే కోరినప్పటికీ ఆ పార్టీ ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. వీసీకేకు ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నారు. టీవీకే ఆహ్వానం అందినప్పటికీ డీఎంకే భాగస్వాములుగా ఉన్న వామపక్షాలు, ఇండియన్ యూనియన్ ముస్లిం లిగ్ పార్టీలు టీవీకేకు సపోర్ట్ నిరాకరించాయి. ఈ పార్టీల నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలు డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్‌ను కలుసున్నారు. అనంతరం డీఎంకేకు తమ మద్దతు కొనసాగుతుందని ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన ఆరుగురు ఎమ్మెల్యేల బలాన్ని టీఎంసీ ఎలా కూడగట్టనుందనేది సస్పెన్స్‌గా మారింది..




# జమ్మికుంట రూరల్,వావిలాల, వ్యవసాయ,పంట ప్రమాద స్థలాన్ని పరిశీలించిన వొడితల ప్రణవ్





**"రైతులకు అండగా ఉంటాం... ఎలాంటి నష్టం జరిగినా ప్రభుత్వం ఉంటుంది"**

**మన దునియా ప్రతినిధి కమలాపూర్**

వావిలాల నుంచి వంతడుపుల వెళ్లే రహదారిపై ఇటీవల జరిగిన ప్రమాద ఘటనపై హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ స్పందించారు. బుధవారం సంఘటన స్థలాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన ఆయన, బాధిత రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ప్రమాదంలో పంట నష్టం చెందిన తీరును రైతుల నుంచే వివరంగా అడిగి తెలుసుకున్న ప్రణవ్, రైతుల పరిస్థితిని చూసి ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనను చూసిన వెంటనే పలువురు రైతులు భావోద్వేగానికి గురవగా, వారికి ధైర్యం చెప్పి ఓదార్చారు.ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ, "ఇది రైతు ప్రభుత్వం... రైతులకు ఎలాంటి కష్టం రానివ్వం. ప్రతి రైతు పక్కన కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుంది" అని హామీ ఇచ్చారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే అధికారులను అప్రమత్తం చేసి, బాధిత రైతులకు తక్షణ సహాయం అందించాలని సూచించినట్లు తెలిపారు. అలాగే నష్టపరిహారం త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడినట్లు వెల్లడించారు.

# కేటీఆర్ వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనం: సీతక్క

**మన దునియా,హైదరాబాద్,మే06**

కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు. కేటీఆర్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనమని సీతక్క పేర్కొన్నారు.'రైతులను బీఆర్ఎస్ పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. బీఆర్ఎస్ హయాంలో పూర్తి రుణమాఫీ జరగలేదు. నాలుగు విడతలతో రైతులను ఇబ్బందులకు గురిచేశారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం ఇవ్వలేదు. కానీ, ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వం బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చింది. కేసీఆర్ పంట బోనస్ హామీ నెరవేర్చలేదు. ప్రస్తుత ప్రభుత్వం పంటలకు బోనస్ ఇస్తోంది. రైతు బంధు నిధుల్లో బీఆర్ఎస్ తీవ్ర జాప్యం చేసింది. మా ప్రభుత్వం 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు విడుదల చేసింది' అని మంత్రి సీతక్క తెలిపారు.'ఫామ్ హౌస్ పాలనలో రైతులు నష్టపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం కట్టుబడి పనిచేస్తోంది. ప్రజల్లో తిరుగుతున్నాం.. ఫారిన్ టూర్లలో కాదు. సమ్మక్క-సారలమ్మ ఆలయంపై కేటీఆర్ అసత్య ఆరోపణలు చేశారు. కమిషన్ల గురించి మాట్లాడే హక్కు కేటీఆర్‌కు లేదు. ప్రజలను తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు మానుకోవాలి. లేకుంటే అదే ప్రజలు బుద్ధి చెప్తారు' అని సీతక్క వెల్లడించారు..



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com